# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ ఆదివారం, 03 - ఆగష్టు - 2025 సంపుటి : 16 సంచిక : 04 పేజీలు 08 వెల : 6/-


## ఓటు పారదర్శకత పేరిట

# పౌర గోప్యతపై యుద్ధం?

- ఈసారి తెలంగాణలో పోటు మాత్రమే కాదు ఓటరే ఎస్ఐఆర్ ద్వార కేంద్ర బిందువుగా మారబోతున్నాడు
- రాష్ట్రంలో జరగనున్న ఉప ఎన్నిక.. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా నిశ్శబ్దంగా ఎస్ఆర్ఐ అమలుకు అడుగులు
- ప్రతి వ్యక్తి ఓటు హక్కు మాత్రమే కాదు..
- అది వ్యక్తిత్వం ఆ హక్కును ట్రేస్ చేయడం కాదు గౌరవించాలి
- ఓటర్ తాతలు, తండ్రులు ఎక్కడ ఓటు వేశారు?
- ప్రజల వ్యక్తిగత సమాచారం సేకరణపై ఇప్పటికే బీహార్‌లో వ్యక్తమౌతున్న ఆందోళన
- ప్రజల గోప్యత త్యాగమవ కూడదంటున్న రాజకీయ విశ్లేషకులు ఎంఎస్ రెడ్డి, పౌర హక్కుల న్యాయవాది మాబియా బేగం
- ఇప్పటికే రాష్ట్రంలోని కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నత అధికారులతో రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వీడియో సమావేశాలు ఆదేశాలు జారీ
- రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల నుండి వచ్చి స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న వలసదారుల ఓట్లను తొలగించే అవకాశం ఉందా?












టైమ్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి

తెలంగాణ రాష్ట్రంలో జరగ బోవున్న ఉప ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా కేంద్ర ఎన్నికల కమిషన్ సున్నితంగా, గుట్టు చప్పుడు కాకుండా ఎస్ఐఆర్ అమలు పరచేందుకు మార్గదర్శకాలను రూపొందిస్తుంది. బీహార్ రాష్ట్రంలో జరగబోవు అసెంబ్లీ ఎన్నికల ఎస్ఐఆర్ అమలులో ఏర్పడ్డ గడ్డు పరిస్థితిలో కనుగుణంగా ప్రస్తుతం ఎస్ఐఆర్ ప్రేరణ మోడల్ లాగా మారింది. ఈ విధానాన్ని తెలంగాణ రాష్ట్రంతో సహా ఇతర రాష్ట్రాలలో అధికారికంగా ప్రవేశపెట్టాలన్న ఆలోచన కేంద్ర ఎన్నికల కమిషనర్ వద్ద ఉందన్న సంకేతాలు విశ్వస నీయ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. ఈ మేరకు ఇటీవల తెలంగాణ ఎన్నికల కమిషన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్రంలోని జిల్లాల జిల్లా కలెక్టర్లు, ఎస్పీ స్థాయి పోలీస్ అధికారులు, వివిధ ఉన్నత శాఖల అధికారులతో వీడియో సమాషాలు ఏర్పాటు చేసింది. ఎస్ఐఆర్ నమోదుపై ఆదేశాలు కూడా జారీ చేసింది. అంతేగాక బీహార్ కేరళ గుజరాత్ రాష్ట్రాల సంబంధిత అధికారులతో అధ్యయనం చేస్తుంది. రాష్ట్రంలోని జిల్లాల స్థాయి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నతాధికారు లపై లక్ష్యాలు, బాధ్యతలను వివరించినట్లు సమాచారం. అంతేగాక జిల్లా కలెక్టర్లకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎస్ ఐ ఆర్ అమలుకు ప్రత్యేక మానెటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశిం చింది. ఎస్ఐఆర్ అమలు లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ఫిర్యాదులను తక్షణమే స్పందించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని కోరింది. వాలంటీర్లు ఐటీ సెల్ సోషల్ మీడియా సెల్ ఆధారంగా సమాచార శాఖల కోసం ప్రయత్నించాలని అంతేగాక బ్లాక్ లెవెల్ మండల అధికారులు తగిన శిక్షణ కల్పించాలని గ్రీవెన్సాటిగా కలెక్టర్‌లో స్వయంగా బాధ్యత వహించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఎస్ఐఆర్ విధి విధానాల పరిశీలిస్తే, ప్రజల గోప్యత, త్యాగం అవ్వకూడదు అని మాటలు ఇప్పటికే దేశవ్యాప్తంగా చర్చకు దారి తీస్తున్నాయి, ఎస్ఐఆర్ విధానం పై ఎలక్షన్ కమిషన్ ముందుగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు వివరించాల్సిన ఆవశ్యకత ఉందని పలువురు భావిస్తున్నారు. ఎలక్షన్ కమిషన్ చేతికి ప్రజల వ్యక్తిగత సమాచారం చేరితే వీటిని సంరక్షించే విధానాలను వివరించాల్సింటుందని, ఆర్‌టిఐ ద్వారా, బిఎల్ఓల పనితీరు పర్యవేక్షించేందుకు ప్రజలను అప్రమత్తం చేసేందుకు ప్రతి గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తే బాగుండేదని పలువురు భావిస్తున్నారు. ముఖ్యంగా సమాచారాన్ని సేకరించే బి ఎల్‌వో లు ఓటర్ యొక్క తాతల బర్త్/రేషన్ డేటా ఆధారంగా సర్టిఫికెట్, ఆధార్ ఓటర్ లింకింగ్, పాస్పోర్ట్/పాన్ కార్డ్ క్రాస్ వెరిఫికేషన్, కుటుంబం వారసత్వ గుర్తింపు, గ్రామస్థాయిలో ఏ ఎంఆర్ యు టి స్కీం సహకారంతో సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా సిద్ధం చేయడం వంటి వివరాలను బిఎల్వోలు సేకరిస్తారు. ఇట్టి వివరాలను ఐఓసిఆర్ సిస్టం ద్వారా స్కాన్ చేసి డేటాను ఎలక్ట్రోరల్ (ఓటర్ల జాబితా) తో మ్యాపింగ్ చేస్తారు, ఈ విధానం వల్ల పౌరుల గోప్యతకు లోపం వాటిల్లే ప్రమాదం పొంచి ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఈ మేరకు రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ఆయా జిల్లాల జిల్లా కలెక్టర్లు, ఆస్థాయి అధికారులతో రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్ ఇటీవల నిర్వహించింది, అంతేగాక బిఎల్ఓ నియామకాలపై ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ బీహార్ తరహాలో విస్తృతస్థాయిలో ఓటర్ల వివరాలు ఫ్యామిలీ లింక్ ఆధారిత డేటా సేకరణకు కార్యచరణను ప్రారంభించిం ది. అంతేగాక బిఎల్‌వో నియామకం శిక్షణ, శాఖల మధ్య కోఆర్డినేషన్, డూప్లికేట్ ఓటర్ల క్లీనప్, ఫ్యామిలీ మ్యాపింగ్, వివిధ రాజకీయ పార్టీలు ప్రజలం దరికీ సమాచార హక్కు ప్రకారం

మిగతా 8లో..

## మంత్రి కొండా సురేఖకు షాక్

**21లోపు ఆమెపై క్రిమినల్ కేసు నమోదు చేయండి.. నోటిసులు ఇవ్వండి**

**కేటీఆర్ పరువు నష్టం దావా కేసులో పోలీసులకు నాంపల్లి కోర్టు ఆదేశం**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

టాలీవుడ్ నటులు నాగచైతన్య, సమంత విడాకులకు మాజీ మంత్రి కేటీఆరే కారణం అంటూ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పోలీసులను నాంపల్లి కోర్టు ఆదేశించింది. సురేఖ చేసిన వ్యాఖ్యల వల్ల తన పరువుకు భంగం కలిగిందని నాంపల్లిలోని ప్రత్యేక జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఎక్సైజ్ కోర్టులో గత అక్టోబరులో కేటీఆర్ క్రిమినల్ పరువు నష్టం దావా వేశారు. దీనిపై సుదీర్ఘంగా విచారణ జరిపిన న్యాయస్థానం ప్రాథమిక సాక్ష్యాలను పరిశీలించి, సురేఖపై ఈనెల 21లోపు క్రిమినల్ కేసు నమోదు చేసి, ఆమెకు నోటీసులు జారీ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. కేటీఆర్‌పై సురేఖ నిరాధారమైన ఆరోపణలు చేశారన్న తమ వాదనలతో న్యాయస్థానం ఏకీభవించిందని కేటీఆర్ తరపు న్యాయవాది సిద్ధార్థ్ తెలిపారు. సాక్షుల వాంగ్మూలాలను, కోర్టులో తాము సమర్పించిన వీడియోలు, వార్తలను న్యాయస్థానం పరిశీలించి బీఎన్ఎస సెక్షన్ 356 కింద ఈ ఉత్తర్వులు ఇచ్చిందని ఆయన చెప్పారు.

## ఒలింపిక్స్‌లో పతకాలే లక్ష్యం

**క్రీడాభివృద్ధికి రాష్ట ప్రభుత్వం సంపూర్ణ సహకారం**

**తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్‌లో సీఎం రేవంత్ రెడ్డి**




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఒలింపిక్స్‌లో పతకాలే లక్ష్యంగా తెలంగాణ స్పోర్ట్స్ పాలసీని రూపొందించినట్టు రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దక్షిణ కొరియా వంటి చిన్న దేశాలు ఒలింపిక్స్‌లో పతకాలు సాధిస్తుండగా.. భారత్ ఒక్క పసిడి పతకం సాధించలేని దుస్థితిలో ఉండటం ఎంతో బాధించింది. విశ్వ క్రీడల్లో భారత్ పతక వేట సులభతరం కావాలి, అందుకు తెలంగాణ క్రీడాకారులు ముందంలో నిలవాలనే సంకల్పంతో రాష్ట్రాన్ని క్రీడా హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. స్పోర్ట్ కల్చర్ సృష్టించేందుకు, యువత క్రీడలపై ఫోకస్ పెట్టేందుకు ప్రభుత్వాలతో పాటు కార్పోరేట్ కంపెనీలు, క్రీడాకారుల సహకారం అవసరం. ఒలింపిక్స్‌లో పతక వేటకు తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ ఓ బంగారు దిక్సూచిగా నిలుస్తుందని రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని హెచ్ఐసిసి వేదికగా తొలి తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్ జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ స్పోర్ట్స్ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, శాట్జ్ చైర్మెన్ కే. శివసేనా రెడ్డి, క్రీడాశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్ రంజన్, శాట్జ్ ఎండీ సోనీ బాలాదేవి లతో కలిసి తెలంగాణ నూతన క్రీడా విధానాన్ని ఆవిష్కరించారు. భారత మేటీ క్రీడాకారులు అనిల్ కుంబ్లే, అభినవ్ బింద్రా, గగన్ నారంగ్, పుల్లెల గోపీచంద్, అంజూ బాబి జార్జ్, అనూప్ యమా తదితరులు స్పోర్ట్స్ కాంక్లేవ్ చర్చాగోష్టిలో క్రీడాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై విలువైన అభిప్రాయాలను పంచుకున్నారు.

మిగతా 8లో..

# బనకచర్లకు తెలంగాణ వ్యతిరేకం

- ఏపీ మంత్రి లోకేశ్ వ్యాఖ్యలకు ఖండన
- కేంద్ర పర్యావరణ శాఖ, జీఆర్ఎంబీ సైతం వద్దన్నాయి : నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ విమర్శ



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. అన్ని రకాలుగా ఈప్రాజెక్టు సమర్థనీయం కాదన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ బనకచర్లపై ఏపీ మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యలను ఖండించారు. కేంద్ర పర్యావరణ శాఖతోపాటు గోదావరి నదీ యాజమాన్య బోర్డు(జీఆర్ఎంబీ) వ్యతిరేకించిన విషయాన్ని గుర్తు చేశారు. స్వయంగా తాను కేంద్రానికి లేఖలు రాసినట్టు ఈ సందర్భంగా మీడియాకు లేఖలు విడుదల చేశారు. బనకచర్ల ప్రతిపాదిత ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ కేంద్ర మంత్రులు సీఆర్ పాటిల్, నిర్మలా సీతారామన్, జలసంఘం చైర్మెన్‌కు లేఖలు రాసినట్టు వివరించారు. ఈ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వ విధానం స్పష్టంగా ఉందని అభిప్రాయ పడ్డారు. బీఆర్ఎస్ నిరాధార ఆరోపణలు ప్రచారం కోసం మాత్రమేనని చెప్పారు. బీఆర్ఎస్ సర్కారు తన హయాంలో జాగ్రత్తలు తీసుకుంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదన్నా రు. బీఆర్ఎస్‌వి గాలి మాటలు తప్ప వాస్తవం లేదని అభిప్రాయ పడ్డారు.

మిగతా 8లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
03-08-2025
2

## ఘనంగా బంజారా తీజ్ ఉత్సవాలు పెద్దలకు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



నిజామాబాద్ నగరంలోని పాత కలెక్టరేట్ మైదానంలో శనివారం బంజారా తీజ్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాలలో భాగంగా, బంజారా సమాజానికి విశిష్ట సేవలు అందించిన పెద్దలను ఘనంగా సన్మానించారు. తీజ్ మండలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పౌర దేవి పీఠాధిపతి శ్రీబాబు సింగ్ మహారాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బంజారా సమాజ అభివృద్ధికి, సంస్కృతీ పరిరక్షణకు పాటుపడిన బాధవత్ చత్రు, బాధవత్ రాములు, మరియు బాధవత్ పరుశురాంలను శ్రీ బాబు సింగ్ మహారాజ్ తీజ్ మండలి బృందం శాలువాలతో సత్కరించి, వారి సేవలను కొనియాడారు. బంజారా సంప్రదాయాలను మరియు సంస్కృతిని ప్రతిబింబిస్తూ ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వారు పేర్కొన్నారు.గత కొన్ని రోజులుగా పాత కలెక్టరేట్ మైదానంలో జరుగుతున్న ఈ తీజ్ ఉత్సవాలు బంజారాల ఐక్యతకు, వారి సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని బంజారా నాయకులు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ పూజలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు సత్యం, లచ్చిరాం, డాక్టర్ మోతిలాల్ నాయక్, బిలోజి నాయక్, శంకర్ నాయక్, ఛత్రు నాయక్, రాములు నాయక్ లతో పాటు పెద్ద సంఖ్యలో బంజారా సోదర సోదరీమణులు, యువతీ యువకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ‘అభివృద్ధికి చిరునామా మాజీమంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి’

### యూత్ కాంగ్రెస్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామ్మర్తి గోపి, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణురాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ







మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి అభివృద్ధికి చిరునామాగా నిలిచారనడంలో ఎటువంటి సందేహం లేదని యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు రామర్తి గోపి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు వేణు రాజ్ అన్నారు. మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరదబట్టు వేణురాజ్ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామ్మర్తి గోపితో కలిసి నగరంలోని మెడికల్ కళాశాల వద్ద మెడికల్ కళాశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి సుదర్శన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామ్మర్తి గోపి, వేణురాజ్ మాట్లాడుతూ.. పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి నిజామాబాద్ జిల్లా అభివృద్ధి ప్రదాత అని, గతంలో ఆయన మంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి, జిల్లా అభివృద్ధికి చేసిన సేవలు మరువలేని ఆయన కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నీటిపారుదల, ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేసే శాఖల్లో పలు రకాల విప్లవత్మక మార్పులతో పాటు అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ముఖ్యంగా నీటిపారుదల శాఖ మంత్రిగా పలు ప్రాజెక్టులతో పాటు ఎత్తిపోతల పథకాలను పూర్తి చేసి ప్రజలకు సాగునీరు, త్రాగునీరు అందించారని తెలిపారు. అలాగే ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న సమయంలో మన జిల్లాకు ప్రభుత్వ మెడికల్ కళాశాలను మంజూరు చేయించిన ఘనత కూడా సుదర్శన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఎంతోమంది పేద విద్యార్థులు ఇక్కడ ఉచితంగా వైద్య విద్యను అభ్యసిస్తున్నారంటే అది కేవలం సుదర్శన్ రెడ్డి కృషి ఫలితమే అని వారు అన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అభివృద్ధిలో సుదర్శన్ రెడ్డి చెరగని ముద్ర వేసారని, ప్రస్తుత ప్రభుత్వంలో కూడా నిజామాబాద్ జిల్లా అభివృద్ధి కోసం ఆయన ప్రణాళిక రచించారని, ఎన్నికల సమయంలో జిల్లాకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను సుదర్శన్ రెడ్డి దగ్గరుండి నెరవేర్చుతారన్నారు. నిజామాబాద్ జిల్లాలో సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా చేయడమే కాకుండా నిజామాబాద్ జిల్లాను అభివృద్ధిలోనూ అగ్ర భాగాన నిలబెట్టడమే సుదర్శన్ రెడ్డి ధ్యేయం అని అన్నారు. భవిష్యత్తులో సుదర్శన్ రెడ్డి అత్యంత కీలకమైన శాఖకు మంత్రిగా బాధ్యతలు చేపట్టబోతున్నారని, అప్పుడు రాష్ట్రానికి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రజలకు మరింత సేవ చేస్తారని ఆకాంక్షిస్తూ ఎన్.ఎస్.యు.ఐ తరఫున ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ తో పాటు వివిధ విభాగాల ప్రొఫెసర్లు, మెడికల్ కళాశాల విద్యార్థులు, నాయకులు సాయికిరణ్, శివ, హరీష్, కౌశిక్, కనకరాజు, బన్నీ, కిషోర్ పాల్గొన్నారు.

## పాఠశాలలు విజ్ఞాన కేంద్రాలు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



పాఠశాలలు విజ్ఞాన కేంద్రాలని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వ సూచన మేరకు తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ సొసైటీ ప్రత్యేకముగా ప్రణాళిక రచించి అమలు చేస్తున్నదని పేరెంట్ టీచర్ మీటింగ్‌లో విద్యార్థుల తల్లితండ్రులను ఉద్దేశిస్తూ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలు ప్రిన్సిపల్ డా. జి. శ్రీనివాస్ రావు తన ప్రసంగంలో అన్నారు. తిరిగి మైనారిటీ గురుకుల సెక్రటరీగా గౌరవనీయులు బి. షఫీ ఉల్లా నియమితులు కావడం ద్వారా మైనారిటీ గురుకు లములో పూర్వపు ఉత్సాహం వచ్చినదని, పనితీరు కూడా ఎంతో మెరుగు పడుతున్నదన్నారు. తల్లి తండ్రులు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం మెనూ ను పెంచడం ద్వారా మరెంతో మెరుగైన పౌష్టిక ఆహారం విద్యార్థులకు లభించడం, సన్న బియ్యంతో అన్నం పెట్టడము పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేసినారు. అనంతరం ఉపాధ్యా యులతో కలిసి తమ బిడ్డ విద్యా ప్రగతిని తెలుసుకొని సంతృప్తిని తెలియచేసినారు. ఈ కార్య క్రమంలో విద్యార్థులు, తల్లితండ్రులు, పాఠశాల అకడమిక్ కోఆర్డినేటర్ బాదావత్ నరేష్, డిప్యూటీ వార్డెన్ మహమ్మద్ ఇస్మాయిల్ తో పాటు ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్‌సిసి శిబిరంలో డాఫోడిల్స్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

### డాఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాల చైర్మన్ చింతల నరేందర్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఇటీవల నిర్వహించిన పదవ తెలంగాణ బెటాలియన్ వరంగల్ గ్రూప్ ఆధ్వర్యంలోని కంబెండ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్-6 లో డాఫోడిల్స్ పాఠశాల విద్యార్థులు అసాధారణ ప్రతిభను కనబరిచి ప్రశంసలు అందుకున్నారు. ఈ క్యాంప్‌ను కల్నల్ ఎస్.ఎస్. రామదురై నేతృత్వంలో విజయవంతంగా నిర్వాహించుకొని పది రోజుల పాటు జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో డాఫోడిల్స్ (సి.బి.యస్.ఈ)పాఠశాల కు చెందిన 9 మంది విద్యార్థులు పాల్గొని, వివిధ రంగాల్లో తమ సామర్థ్యాన్ని చాటారు. ముఖ్యంగా డ్రిల్ పరేడ్, సెక్షన్ ఫార్మేషన్, యుద్ధ విన్యాసాలు, ఫీల్డ్ క్రాఫ్ట్, షాక్ క్లాసులు, రిపబ్లిక్ డే స్పెషల్ ట్రైనింగ్ వంటి విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారు.ఈ సందర్భంగా డాఫోడిల్స్ (సి.బి.యస్.ఈ)పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, ప్రోత్సాహక కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ చింతల నరేందర్ మాట్లాడుతూ...మా విద్యార్థులు కేవలం పాఠశాల విద్యలోనే కాదు, జాతీయ స్థాయిలో భద్రతా వ్యవస్థకు అవసరమైన శిక్షణలోనూ అద్భుతంగా రాణిస్తున్నారు. ఎన్సీసీ శిక్షణ ద్వారా వాళ్లలో నాయకత్వ లక్షణాలు, సమయపాలన, జాతీయత పట్ల గౌరవం పెరిగింది అని ఈ శిక్షణలో భాగంగా విద్యార్థులు ఆయుధ వినియోగం, వ్యూహాత్మక దాడుల విధానాలు, శత్రు శిబిరాల ధ్వంసం వంటి ప్రాక్టికల్ ట్రైనింగ్‌ను కూడా పొందరిని.మా పాఠశాల విద్యార్థులు ఎన్‌సిసిలో ప్రత్యేక శిక్షణ పొందిన క్యాడేట్స్ తో సేవ కార్యక్రమలు చేసేందుకు మా పాఠశాల ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది చైర్మన్ చింతల నరేందర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ ,డీన్ ఇందుమతి, ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, శశికల, కిరణ్మయి,ఎన్‌సిసి కేర్ టెకర్ వెంకటరత్నం,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## మంకెనకు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎంపీనామా



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

బిఆర్ఎస్ జిల్లా నాయకులు మంకెన రమేష్ ఇటీవల నూతన గృహప్రవేశం చేసిన సందర్భంగా ఖమ్మం లోని వారి నివాసానికి విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఖమ్మం మాజీ ఎంపీ బిఆర్ఎస్ మాజీ పార్లమెంటరీ నాయకులు నామా నాగేశ్వరావు , కనకమెడల సత్యనారాయణ , తన్నీరు రవి , ఆలస్యం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ


టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి కృషితో నేరడ గ్రామానికి చెందిన చెవుల లింగబాబు కు 60 వేల రూపాయలు సీఎం సహాయనిది మంజూరి అయింది. చెక్కు మండల కాంగ్రెస్ నాయకులు మందనపు శ్రీనివాసరావు అందజేశారు. కార్యక్రమంలో చెవుల శంకరరావు లింగబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేరడలో సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన మండవ బాలమ్మకు 25,000/ వేల- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కును ఆమెకు అందజేశారు .ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకెన నాగేశ్వరరావు ,షేక్ దస్తగిరి ,మట్టా పెద్దకృష్ణ ,మట్టా చిన్నకృష్ణ ,మట్టా సూర్యనారాయణ, మట్టా సీతారాములు ,మట్టా శంకరరావు తదితరులు ఉన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై కలెక్టరేట్ ముట్టడి

### ఈనెల 6లోగా సమస్య పరిష్కరించని విషయంలో పోరాటం చేస్తాం

### ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వై. ఓమయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఏఐటీయూసీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గిరిరాజ్ కళాశాల నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి కలెక్టర్ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సమస్యలను తెలుసుకోవడానికి డీఈవో అశోక్ స్వయంగా కార్మికుల వద్దకు వచ్చి వినతిపత్రం స్వీకరించి కార్మికులతో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య, యూనియన్ జిల్లా కార్యదర్శి టి. చక్రపాణీ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు రావలసిన మూడున్నర కోట్ల బకాయిలు ఎప్పటి వరకు చెల్లిస్తారు తెలపాలని, ఎంఈఓలు, హెడ్మాస్టర్ ల వేధింపులు ఆపాలని, రెండు కూరలు పెట్టడం సాధ్యం కాదని, కోడిగుడ్డు పెట్టడం సాధ్యం కాదని, 15 ఆగస్టు రోజు స్వీటు పెట్టడం సాధ్యం కాదని తెలిపారు. ఏ విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా రూ.10వేల వేతనం చెల్లించాలని, ఇన్సూరెన్స్, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, గుర్తింపు కార్డులు, యూనిఫారం ఇవ్వాలని డి ఈ ఓ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందిస్తూ డీఈవో పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కారం కోసం సహకరిస్తానని, ఎంఈఓ లకు రాతపూర్వక ఆదేశాలు ఇస్తామని, ప్రభుత్వ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు. పై సమస్యలు పరిష్కారం కానీ పక్షంలో ఆగస్టు రెండో వారం నుంచి పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి హనుమాన్లు, అధ్యక్షురాలు స్రవంతి, గౌరవాధ్యక్షురాలు సాయమ్మ, గంగమణి, విజయలక్ష్మి, సాయమ్మ, లావణ్య, అంజలి, సబితా, నాగలక్ష్మి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్, ఎరువుల గోడౌన్ ల సందర్శన
- అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి
- సంబంధిత అధికారులకు కలెక్టర్ టి. వినాయ్ కృష్ణారెడ్డి ఆదేశాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ధర్పల్లి మండలం ఒన్నాజిపేట్ లోని జిల్లా పరిషత్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్, ఎరువుల గోడౌన్ లను కలెక్టర్ సందర్శించారు. అలాగే, ఇందల్వాయి మండలంలోని ఎల్లారెడ్డిపల్లిలో గల అంగన్వాడి కేంద్రాలను, సహకార సంఘం ఎరువుల గిడ్డంగిని తనిఖీ చేశారు. పాఠశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది హాజరును పేస్ రికగ్నేషన్ విధానం (ఎఫ్.ఆర్.ఎస్) ద్వారా చేపడుతున్నారా అని ఆరా తీశారు. విద్యార్థుల ప్రవేశాలు, హాజరవుతున్న వారి సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. మౌలిక సదుపాయాలను పరిశీలించి, ఇంకనూ ఏమైనా వసతులు అవసరం ఉన్నాయా అని ప్రధానోపాధ్యాయులను అడిగారు. మద్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. ఎరువుల గిడ్డంగులలో అందుబాటులో ఉన్న నిల్వలు స్టాక్ రిజిస్టర్ లోని వివరాలకు అనుగుణంగా ఉన్నాయా అని పరిశీలించారు. రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, వెంటదివెంట ఇండెంట్ పెట్టి ఎరువుల నిల్వలను తెప్పించుకోవాలని సొసైటీల కార్యదర్శులను ఆదేశించారు. ఎరువుల వివరాలతో కూడిన స్టాక్ బోర్డులను ప్రతి చోటా తప్పనిసరిగా ప్రదర్శించాలని, శాశ్వత ప్రాతిపదికన బోర్డులను ఏర్పాటు చేయించాలని సూచించారు. జిల్లా అవసరాలకు సరిపడా ఎరువులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నందున, ఎక్కడ కూడా ఎరువుల కోసం రైతులు ఇబ్బందులు పడకుండా ప్రణాళికాబద్ధంగా పంపిణీ జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎల్లారెడ్డిపల్లిలో ఒకే ప్రాంగణంలో మూడు అంగన్వాడి కేంద్రాలు కొనసాగుతుండడాన్ని గమనించిన కలెక్టర్ ఎందుకు ఒకేచోట నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. గదులు ఒకేచోట అందుబాటులో ఉన్నందున ఒకే ప్రాంగణంలో నిర్వహిస్తున్నామని స్థానిక అధికారులు తెలిపారు. చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపేందుకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తూ, ఆటపాటల ద్వారా పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలను నిర్వహించాలని అంగన్వాడి టీచర్ రజితను ఆదేశించారు. కాగా, ఎల్లారెడ్డిపల్లిలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రగతి గురించి పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణం చేపట్టేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
03-08-2025


# నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

- 67 నూతన రేషన్ కార్డులు మంజూరు
- డా.రామచంద్రనాయక్ ప్రత్యేక చొరవతో చిన్న గూడూరు గ్రామానికి 41 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాం
- మాజీ సింగిల్ విండో చైర్మన్ రావుల రాంరెడ్డి,
- డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్




టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

స్థానిక మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆఫీస్ ఆవరణంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గుగులోతు సోమన్న ఆధ్వర్యంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సింగిల్ విండో చైర్మన్ రావుల రాంరెడ్డి, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ లు హాజరయ్యా. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ మాట్లాడుతూ రేషన్ కార్డులు రానివారు అధైర్య పడాల్సిన అవసరం లేదని, ఇది నిరంతరం ప్రక్రియ అని తెలిపారు. చిన్నగూడూరు గ్రామానికి 67 రేషన్ కార్డులు, 110 యాడింగ్ లు చేయడం ఆనందంగా ఉందని చెప్పుకొచ్చారు. . డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్, మాది సింగిల్ విండో చైర్మన్ రావుల రాంరెడ్డి సారధ్యంలో గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు పోతుందని అన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ నాయకులు ఇల్లులు తిరిగి సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన సంవత్సరం నరకాలంలోనే అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముందుకు పోతుందని అన్నారు. ప్రతి రైతుకు రెండు లక్షలు రుణమాఫీ, కింటాకు 500 బోనస్ తో ప్రభుత్వం మంచి కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సంపత్, ఎంపీడీవో కిన్నెర యాకయ్య, నాయకులు మూల మురళీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు దొంగరి నరసయ్య, బిక్కు నాయక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చాట్ల రామచంద్రు, జంపాల శ్రీనివాస్, దాసరి శ్రీను, గ్రామ పెద్దలు దేశ గాని నారాయణ, టీజేఎస్ మండల అధ్యక్షులు గాడి పెల్లి అనిల్, గ్రామస్తులు గాడి పెల్లి సుమన్, డీలర్లు గాడి పెల్లి సత్యనారాయణ, గంగారబోయిన శ్రీదేవి, మైనార్టీ నాయకులు షేక్ రఫీ, వడ్లకొండ భాస్కర్, నారాయణ, నీలంబిక్షం, , గ్రామపంచాయతీ సిబ్బంది, అధికారులు, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీలో సమస్యలపై అధికారులు దృష్టి సారించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ విశ్వవిద్యాలయంలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించాలని తెలంగాణ యూనివర్సిటీ పి డి ఎస్ యూ నాయకుడు గౌతమ్ రాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఓల్డ్ బాయ్స్ హాస్టల్ లో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీలో గర్ల్స్ ప్రస్తుతం ఉన్న గర్ల్స్ హాస్టల్ లో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు ఉంటున్నారని, నిధులు ఉన్న హాస్టల్ పనులు ఎందుకు ప్రారంభించటం లేదని ప్రశ్నించారు. హాస్టల్స్ లో వాష్ బేషన్స్ నల్లాలు పనిచేయటం లేదని, వర్షాకాలం దృశ్య కిటికీలకు దోమ తెరలు ఏర్పాటు చేయాలని, పాములు, ఇతర కీటకాలు రోడ్ల పై ఉంటున్నాయని, రోడ్డు పక్కల గడ్డిని తొలగించాలని,ఇంజనీరింగ్ కోర్సులకు ప్రత్యేకమైన నోటిఫికేషన్ ఇచ్చి రెగ్యులర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తే. యూ పి డి ఎస్ యూ నాయకులు రాకేష్, ఆకాశ్, ప్రభాస్, తిరుపతి తదితదిరులు పాల్గొన్నారు.



# రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణ పనుల పరిశీలన ఎమ్మెల్యే కృష్ణారావు

## కార్పొరేటర్లు రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్‌లో రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం పనులను పరిశీలించిన కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణం లో తనవంతుగా సహకారం అందిస్తానని గతములో తన నిధులతో 11 లక్షల వేచించి దేవాలయంలో బోర్ వేయడంతో పాటు షెడ్ అనగా కళ్యాణ మండపం పేదలకు ఉపయోగపడుతుందని, దాని ద్వారా దేవాలయానికి నిధులు సమకూర్చాలని ఆలోచించి ఎమ్మెల్యే షెడ్డు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, నాయకులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ బెయిల్ ఇప్పించే బాధ్యత తీసుకోవాలి

## ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు హనుమంతరావు

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / దేవునిపల్లి




నేటి రోజుల్లో పలు గ్రామీణ ప్రాంతాలలోనే కాకుండా అన్నిచోట్ల ఆర్ఎంపి, పిఎంపీ లపై దౌర్జన్యం చేస్తూ వారిపై కేసులు బనాయిస్తున్నారని, అటువంటి వారికి స్టేషన్ బెయిల్ ఇప్పించే బాధ్యత నాయకులు తీసుకోవాలని ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు హనుమంతరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిలో సాధారణ ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స కోసం వెళ్లాలంటే భయాందోళన చెందుతున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. కేవలం టెస్ట్ ల కోసమే సుమారు 5వేలకు పైగా బిల్లు వేస్తున్న పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. అటువంటి పరిస్థితుల్లో ఆర్ఎంపి, పిఎంపీలను ఆశ్రయించాల్సిన సాధారణ ప్రజలకు సరైన వైద్యం అందడం లేదని తెలిపారు. ఈ విషయంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు ఉద్దేశపూర్వకంగా దాడులు చేస్తున్నారని ఆరోపించారు. తమపై దాడులు చేయాల్సిన అర్హత, హక్కు వారికి లేదని ఆయన స్పష్టం చేశారు. అయినప్పటికీ కేసులు బనాయిస్తే స్టేషన్ బెయిల్ ఇప్పించాల్సిన బాధ్యత నాయకులు వహించాలన్నారు. ఆర్.ఎం.పి వ్యవస్థ కోసం ప్రతి ఒక్కరు ఉమ్మడిగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆర్ఎంపీలను ఆగం చేయాలనే ఆలోచనను ఐకమత్యంతో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా డబ్బులు వసూలు చేసి సంఘాలను స్థాపించడం ఏమాత్రం సరికాదని, ఈ వృత్తిని నమ్ముకొని పనిచేస్తున్న వారిని గౌరవించాలని ఆయన కోరారు. అయితే సంఘ భవనం నిర్మించడం గొప్ప విషయం కాదు కానీ దానిని సక్రమంగా, సమగ్రంగా నిర్వహించే వారు, అలాంటి నాయకులు కావాలని ఆయన సూచించారు. ఏది ఏమైనాప్పటికీ ఆర్ఎంపీలంతా సంఘటితమై సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడిన కామారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నిజ్జన విఠల్, డి. మాణిక్యం తో పాటు రాష్ట్ర అధ్యక్షుడు నేతి రాజేశ్వరరావు, రాష్ట్ర ప్రధానకార్య బొల్లేపల్లి శ్రీనివాసరాజు, రాష్ట్ర మహిళా కార్యదర్శి ఈ. ఉదయ, గీత, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎస్. శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా ప్రధానకార్యదర్శి ధనరాజ్, వివిధ ప్రాంతాల సభ్యులు పాల్గొన్నారు.

# గౌరారంలో వీర హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండలంలోని గౌరారం గ్రామంలో శనివారం వీర హనుమాన్ మందిరంలో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాలు బాగా సకాలంలో కురవాలని పంట మంచిగా పండాలని దేవుని ప్రార్థించారు. అనంతరం గుర్రంపై శ్రీరామ ఆంజనేయ స్వామి మందిరం వరకు ఉత్సవ విగ్రహాలను భజంత్రీలతో ఊరేగింపు నిర్వహించారు. ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలోని రెండవ శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ యువకుడు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండలంలోని మహాదేవ్ పల్లి గ్రామానికి చెందిన భాస్కరరావు తండ్రి చందర్ రావు (35) యువకుడు సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. హైదరాబాద్ లో చికిత్స పొందుతూ శనివారం రోజు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. భాస్కరరావు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# కల్దుర్కిలో ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ మండలం కల్దుర్కిలో కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ పటేల్ అద్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించా రు. ఆలయాలలో పూజలు నిర్వహించారు. టపాసులు పేల్చి కేకులు కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ప్రకాష్ పటేల్ మాట్లాడుతూ..అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ మొదలుకొని చౌరస్తా వరకు ఫ్లెక్సీ లు, కట్ అవుట్ లు కట్టి వారి అభిమానాన్ని చాటుకున్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేపట్టి అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. రక్త దాన శిబిరంలో ఏర్పాటు చేసి కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున రక్త దానం



చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, సంపూర్ణ ఆయురారోగ్యాలతో బోధన్ నియోజకవర్గ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు తూము శరత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు పాషా,నాగేశ్వర్ రావు, ఏఎంసీ చైర్మన్ శంకర్,హంస సొసైటీ ఛైర్మెన్ మంధర్నా రవి,నాయకులు దాము,జిల్లా అధికార ప్రతినిధి చిత్రాల ప్రమోద్ కుమార్ చిన్న,వీడిసి కోశాధికారి గమరపేట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల ధర్నా పిలుపు

## ఖమ్మం కలెక్టరేట్ ఎదుట 5న నిరసన



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ ఈ నెల 5న ఖమ్మం కలెక్టరేట్ ఎదుట యు.ఎస్.పి.సి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టనున్నారు. దీనిని విజయవంతం చేయాలని టీఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ పిలుపునిచ్చారు. బోనకల్ చింతకాని ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...

## బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల

జీవో 25 సవరణ, టీచర్ పోస్టుల భర్తీ, పెండింగ్ బిల్లుల విడుదల, పాత పెన్షన్ ఎంపిక, సిపిఎస్ రద్దు, డీఈఓ, ఎంఈఓ ఖాళీల భర్తీ, పదోన్నతుల్లో 40% వాటా, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్ పే, మోడల్ స్కూల్, గురుకుల ఉద్యోగులకు హెల్త్ కార్డులు, జీవో 317 సమస్య పరిష్కారం,ఎయిడెడ్ పాఠశాలల విలీనం వంటివి డిమాండ్లుగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ చింతకాని నాయకులు పసుపులేటి పుల్లారావు ,కృష్ణారావు, అనిత, ఖాదర్ టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల నాయకులు ఎం. నారాయణ, కే. వెంకటేశ్వర్లు పి .రాణి, జుబేదాబేగం, వీర రాజు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కామ్రేడ్ మర్రి వెంకయ్య వర్ధంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని ఆళ్లపాడు మాజీ సర్పంచ్ మర్రితిరుపతిరావు, తండ్రి కామ్రేడ్ మర్రి వెంకయ్య వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారి స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం మాజీ సర్పంచ్ మర్రితిరుపతిరావు మాట్లాడుతూ ఆళ్లపాడులో కామ్రేడ్ మర్రినాగయ్య, కోటయ్య వెంకయ్య, చంద్రయ్య ని స్ఫూర్తిగా తీసుకోవాలని వీరు నలుగురు అన్నదమ్ములు ఎల్లప్పుడూ పార్టీ కోసమే పని చేస్తూ, ఎన్నో అడ్డంకులు ఎదురైన నమ్మిన పార్టీని వీడకుండా కమ్యూనిస్టు సిద్ధాంతాలను ముందుకు తీసుకోవడంలో ముఖ్య పాత్ర పోషించారని, ఇప్పటికీ మా కుటుంబ సభ్యులందరూ వారి స్ఫూర్తితో పార్టీ అడుగుజాడల్లో నడుస్తున్నారు అని తెలియజేశారు అనంతరం వారికి విప్లవ జోహార్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి బండినాగేశ్వరరావు శాఖ సభ్యులు, బుంగ ఆంజనేయులు, బండి పుల్లయ్య, షేక్ ఉద్దడుసాహేబు, ఖాసిం సాహేబు,శరీప్ రామారావు, అల్లిక కబ్బయ్య, మందసోమయ్య, మర్రి సాయికుమార్, షేక్ నాగులు మీర ,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ అఖల్..

# కుల్గాంలో ముగ్గురు ఉగ్రవాదులు హతం

కుల్గాం: జమ్ముకాశ్మీర్ లోని కుల్గాం జిల్లాలో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. జిల్లాలోని దేవ్‌సర్ ఏరియాలోని అఖల్ అటవీ ప్రాంతంలో జరిగిన భీకర ఎన్‌కౌంటర్‌లో భద్రతా దళాలు ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చాయని అధికారులు శనివారం వెల్లడించారు. దట్టమైన అటవీ ప్రాంతంలో ఉగ్రవాదుల కదలిక గురించి పక్కా నిఘా సమాచారం ఆధారంగా.. శుక్రవారం సాయంత్రం భారత సైన్యం, సిఆర్‌పిఎఫ్, జమ్మూ కాశ్మీర్ పోలీసులు ఆపరేషన్ అఖల్ ను ప్రారంభించింది.

TIMES OF VARTHA (02-08-2025)MADK12_times of varha main (13-2).qxd 8/3/2025 5:39 AM Page 4

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
03-08-2025


# గని ప్రమాదంలో కార్మికుని మృతి

- కేకే 5 గనిపై కార్మిక సంఘాల ఆందోళన
- మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి వివేక్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి/మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





సింగరేణి ఏరియాలోని కేకే 5 గని పై శుక్రవారం జరిగిన గని ప్రమాదంలో రాసపల్లి శ్రావణ్ కుమార్ (32) కార్మికుడు మృతి చెందాడు. రామకృష్ణాపూర్‌కు చెందిన జనరల్ అసిస్టెంట్ శ్రావణ్ కుమార్ కేకే 5 గనిలో యాక్టింగ్ ఎస్డిఎల్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తుండగా, శుక్రవారం రెండవ షిఫ్టులో సుమారు సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఎస్డిఎల్ యంత్రం మొరాయించడంతో, శ్రావణ్ దానిని పరిశీలిస్తుండగా, అకస్మాత్తుగా సైడ్ ఫాలై, ఒక్కసారిగా సైడ్ శ్రావణ్ పై కూలిపోయింది. దీంతో ఎస్డిఎల్ యంత్ర మధ్య ఇరుక్కుపోయిన శ్రావణ్ కుమార్ తీవ్రంగా గాయపడి, అపస్మారక స్థితికి చేరుకున్నాడు. ప్రమాదాన్ని గమనించిన తోటి కార్మికులు అప్రమత్తమై అతనిని గని లోపల నుండి తీసుకువచ్చి, సమీపంలోని కేకే 1 డిస్పెన్సర్ కి, అక్కడి నుండి రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం శ్రావణ్ ను కరీంనగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో అతను మృతి చెందాడు.

## కార్మిక సంఘాల ఆందోళన

యాజమాన్యం నిర్లక్ష్యం మూలంగానే యాక్టింగ్ ఎస్డిఎల్ ఆపరేటర్ శ్రావణ్ కుమార్ మృతి చెందాడని కార్మిక సంఘాల నాయకులు ఆరోపించారు. శనివారం గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి, ఐఎన్టియుసి, సిఐటియు, టీబీజీకేఎస్ ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు విధులు బహిష్కరించి, గని ద్వారం ఎదుట ధర్నా నిర్వహించి, ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, అధికారుల ఒత్తిడితోనే శ్రావణ్ కుమార్ మృతి చెందాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన స్థలంలో సరైన వైద్య పరికరాలు అందుబాటులో లేవని, కనీసం స్ట్రెక్చర్ సైతం లేకపోవడంతో ప్రమాదంలో గాయపడిన శ్రావణ్ ను ఆసుపత్రి తరలించడంలో జాప్యం జరిగిందన్నారు. సరైన సమయంలో చికిత్స అందించకపోవడంతో కార్మికుడు మృతి చెందాడని తెలిపారు. అధికారులకు ఉత్పత్తిపై ఉన్న కార్మికుల రక్షణ పై లేదని ఆరోపించారు. గని ప్రమాదంపై సమగ్ర విచారణ నిర్వహించి, బాధ్యులైన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మరణించిన మృతుడు శ్రావణ్ కుమార్ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

కార్మిక సంఘాల ఆందోళన



శ్రావణ్ కుమార్ ఫైల్ ఫోటో

పరామర్శించిన మంత్రి వివేక్

## పరామర్శించిన మంత్రి వివేక్

గని ప్రమాదంలో మృతి చెందిన శ్రావణ్ కుమార్ భౌతికకాయాన్ని రామకృష్ణాపూర్ ఆసుపత్రిలో రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి సందర్శించి, శ్రావణ్ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని కేకే 5 గనిని సందర్శించి, గని అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులతో మాట్లాడి ప్రమాద వివరాలు, గనిలో రక్షణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ ని ఫోను ద్వారా సంప్రదించి, శ్రావణ్ కుటుంబానికి ఆదుకోవాలని, ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ, ముందుగా శ్రావణ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుని కుటుంబాన్ని అండగా ఉంటామని భరోసా కల్పించారు. శ్రావణ్ కుటుంబ సభ్యులకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించడం తోపాటు సింగరేణి నుండి అన్ని బెనిఫిట్స్ అందేలా చూస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కార్మికుల కల్పిస్తున్న రక్షణ విషయంపై సింగరేణి ఏరియా జిఎం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని సింగరేణి అధికారులకు ఆదేశించారు. సింగరేణి సంస్థకు లాభాలే కాకుండా, సింగరేణి కార్మికుల ప్రాణాలే ముఖ్యమన్నారు. గనిపైన కార్మికులతో మాట్లాడి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో, సింగరేణి అధికారులతో కార్మిక సమస్యలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## శ్రావణ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో గని ప్రమాదంలో మృతిచెందిన శ్రావణ్ కుమార్ భౌతికకాయాన్ని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్, నేత డాక్టర్ రాజా రమేష్ లు బిఆర్ఎస్, టిబిజికెఎస్ నాయకులతో కలిసి శ్రావణ్ భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుటుంబ సభ్యులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం బాల్క సుమన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ వైఫల్యం మూలంగానే సింగరేణిలో ప్రమాదాలు అధికమై, కార్మికుల ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి పూర్తి బాధ్యత సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యులని విమర్శించారు. వెంటనే బాధిత శ్రావణ్ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పలు కార్మిక సంఘాల నాయకులు, వివిధ రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు శ్రావణ్ భౌతిక కాయాన్ని సందర్శించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# కళాశాల సమస్యలు పరిష్కరించాలి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గిరిరాజ్ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పిడిఎస్యు కళాశాల కమిటీ ఆధ్వర్యంలో గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్మోహన్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల కమిటీ కార్యదర్శి నసీర్, ఉపాధ్యక్షుడు వినోద్ మాట్లాడుతూ.. గిరిరాజ్ కళాశాలలో ప్రతి కోర్సుకు సంబంధించిన పుస్తకాలు లైబ్రరీలో విద్యార్థుల సంఖ్యకు తగినట్లు సదుపాయం కల్పించాలన్నారు. దాదాపు మూడు వేల మంది విద్యార్థులు చదువుకోడానికి వస్తే వారికి కేవలం ఐదు టాయిలెట్స్ ఉండడం బాధాకరమన్నారు. వెంటనే విద్యార్థులు సరిపడా టాయిలెట్స్ సౌకర్యాలు కల్పించాలన్నారు. గిరిరాజ అనే వ్యక్తి ద్వారా తీసుకున్న భూమి చుట్టూరా ప్రహరీ గోడ నిర్మించి కబ్జాదారుల నుంచి కాపాడాలన్నారు. రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు విద్యార్థులకు బోధించడానికి సరిపడా లెక్చరర్స్ లేకపోవడం విద్యార్థులను చదువుకు దూరం చేయడం దుర్మార్గమన్నారు. వెంటనే సరిపడా లెక్చరర్స్ నియమించి విద్యా బోధన అందించాలని కోరారు. వందలాది విద్యార్థులు ఉంటే కేవలం ఒక క్లాస్ రూమ్ లో మాత్రమే ల్యాబ్ ఫెసిలిటీ ఉండడం దారుణమన్నారు. విద్యార్థుల సంఖ్యకు తగిన విధంగా ల్యాబ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వం నుంచి సహాయం రాకపోవడం, ఉన్న గిరిరాజ్ కళాశాల భవనన్నైనా కాపాడుకావాలని, భవనం మీద చుట్టూరా ఉన్న చెట్లను, కలుపు మొక్కలను తీసివేయాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లోగా సమస్యలు పరిష్కారం కాకుంటే ఉద్యమం చేపడుతారని కళాశాల ప్రిన్సిపల్ కి తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో గిరిరాజ కళాశాల నాయకులు సృజన్, అజయ్, కిరణ్, ధీరజ్, భీమేష్, అరవింద్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# జి.జి. కళాశాలను సందర్శించిన టి.జి.సి.టి.ఏ. రాష్ట్రకార్యదర్శి డాక్టర్ బ్రిజేష్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలను తెలంగాణ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ బ్రిజేష్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాలలు, అధ్యాపకుల క్షేత్ర స్థాయి సమస్యలను తెలుసుకున్నారు. రాష్ట్ర అధ్యాపకుల సమస్యలకు అధికారుల నుంచి, ప్రభుత్వం నుంచి జరుగుతున్న కృషిని తెలియజేశారు. బదిలీలు, కెరీర్ అడ్వాన్స్ స్కీమ్, వంటి తదితర అంశాల పై విశేషమైన కృషి చేసిన కార్యదర్శి డాక్టర్ బ్రిజేష్ ను అధ్యాపకులు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామ్ మోహన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దండు స్వామి, రంగరత్నం, భరత్ రాజ్, ముత్తెన్న, రాజేశ్, చంద్రశేఖర్, ఎన్సిసి. అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి, ఏ.ఓ. రామ్ కిషన్, ఉదయ్ భాస్కర్, అధ్యాపక ఉద్యోగులు పాల్గొన్నారు.

# పోచారంలో ఘనంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఎడపల్లి మండల కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈమేరకు పోచారం గ్రామంలో బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీరడి సాయిలు,చిట్టిబాబు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు నీరడి రవికుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కేకులు కట్ చేసి కాంగ్రెస్ శ్రేణులకు పంపిణీ చేశారు అనంతరం జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సౌమ్యుడు,మృదు స్వభావి అయిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని కోరారు.ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి అందరి మన్ననలు పొందుతున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మరెన్నో పుట్టిన రోజులు జరుపుకొని ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పోచారం గ్రామ కాంగ్రెస్ నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# 11న హైదరాబాద్‌లో పెన్షనర్ల ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



పెండింగ్ డీఏల విడుదల, కొత్త పీఆర్సీ అమలు, నగదు రహిత వైద్యసేవలు, పదవీ విరమణ ప్రయోజనాల చెల్లింపు వంటి ప్రధాన డిమాండ్ల సాధనకు ఆగస్టు 11న 'చలో హైదరాబాద్' పేరిట ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఆల్ పెన్షన్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ తెలిపింది. శనివారం పెన్షనర్స్ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్ రావు మాట్లాడుతూ తమ సమస్యలపై మంత్రులను, అధికారులను పదేపదే కలిసి విన్నవించినా పట్టించుకోవడం లేదని తెలిపారు. 3 లక్షల మందికి పైగా పెన్షనర్లు తీవ్ర ఆవేదనతో ఉద్యమించాలని నిర్ణయించారని నిజామాబాద్ డివిజన్ అధ్యక్షుడు శిర్ప హనుమాన్లు అన్నారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఈ వీల్ నారాయణ, జిల్లా నాయకులు బోజరావు, జి. నరేందర్, సాంబశివరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆదర్శ పాఠశాలలో అలరించిన ఫ్రెషర్స్ వేడుకలు


టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / జక్రాన్ పల్లి



జక్రాన్ పల్లి లోని ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ విద్యార్థులు తోటి ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ప్రెషర్స్ పార్టీ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా డ్యాన్స్ లు చేస్తూ అలరించారు. సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులకు చదువులో ఏవిధంగా ముందుకు వెళ్ళాలి, జూనియర్స్ కు చదువులో ఎలాంటి సహాయ సహకారలు అందించడంలో ముందుంటాం అని విద్యార్థులు నమ్మకం కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధారాణి, కంచరీ రవికుమార్, నజీర్, సత్యం సాయి, బాలరాజు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# గానుగుబండ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల కేంద్రంలోని గానుగుబండ ,అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి టీచర్ జి శోభ ఆధ్వర్యంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏఎన్ఎం నాగలక్ష్మి విచ్చేసి తల్లిపాల వారోత్సవాల గురించి బాలింతలకు గర్భిణీలకు సలహాలు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి అమూల్యమైన వరం అని అన్నారు అలాగే మొదటి ఆరు నెలలు నిండే వరకు తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆహారమని అన్నారు. తల్లిపాలు బిడ్డ మేధాశక్తికి మెదడును మెరుగుపరచడానికి తోడ్పడతాయన్నారు అలాగే విరోచనాలు నిమోనియా వంటి వ్యాధులు నుండి రక్షిస్తాయన్నారు భవిష్యత్తులో రక్త పోటు మధుమేహం ఉబకాయం వంటి జబ్బులు రాకుండా నిరోధిస్తాయన్నారు అనంతరం మన ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో , ఆరోగ్య కార్యకర్త రమ, బాలింతలు,గర్భిణీలు పాల్గొన్నారు.

# ఘనంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు.గ్రామంలోని ప్రధాన రహదారిపై కాంగ్రెస్ నాయకులు భారీ కేకును కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.అనంతరం, జానకంపేటలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మండల పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.అలాగే, గురుకుల పాఠశాలలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేశారు.మంగల్పాడు ఎక్స్ రోడ్డు వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.మండలంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో వచ్చిన కార్యకర్తలు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, బిళ్ళరాంమోహన్,కాంగ్రెస్ నాయకులు నారాయణ చౌదరి, పోలమాల్కరెడ్డి,రజిత యాదవ్, హనుమంత్ రెడ్డి, అనిల్ రెడ్డి, లింగం, విజయ్ గౌడ్, శంకర్ నాయుడు, బొబ్బిలి శ్రీనివాస్, బంజాకామప్ప,కిషన్ గౌడ్, భాస్కర్ రెడ్డి, ఎల్లయ్య యాదవ్,అమానుల్లా, కాజా,తాహెర్, సంజయ్, ఎజాజ్, జహీర్, కృష్ణ, సూరి బాబు, గంగాప్రసాద్, మాచుకూరి గంగాధర్,పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులున్నారు.

# ఘనంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి మరియు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పార్టీ కష్టకాలంలో పార్టీకి వెంటనే నిలబడి కార్యకర్తలకు అండగా ఉండి పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఎల్లప్పుడూ ప్రజల మధ్యలోనే ఉంటూ ప్రజా శ్రేయస్సు కొరకు ఆలోచించే వ్యక్తి సుదర్శన్ రెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లో అనుభవజ్ఞులుగా సుదర్శన్ రెడ్డి ఆలోచనలు పార్టీ కి ఎంతో ఉపయోగపడుతున్నాయని, ఆయన ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ సుదర్శన్ రెడ్డి గతంలో మంత్రిగా ఉన్నప్పుడు నిజామాబాద్ జిల్లాకు మెడికల్ కాలేజ్ తీసుకొచ్చిన ఘనత వారిదేనని, అల్లి సాగర్, గుత్ప ఎత్తిపోతల పథకం లక్ష ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు తీసుకొచ్చిన మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి జిల్లాకు చేసిన సేవలు గుర్తు చేస్తూ కొనియాడారు. అదేవిధంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు మంజూరు చేసిన ఇంజనీరింగ్ కళాశాలలో సుదర్శన్ రెడ్డి పాత్ర కీలకంగా ఉందని, ఆయన ఎల్లప్పుడూ విద్య వైద్యం సాగు త్రాగునీరు అందించే విషయంలో ఎల్లప్పుడూ ముందు ఉంటారని ప్రజల కోసం ఎల్లప్పుడూ ఆలోచించే సుదర్శన్ రెడ్డి ఆ దేవుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మోహన్ రెడ్డి భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ పీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంత రెడ్డి రాజారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రత్నాకర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, రాష్ట్ర ఎన్ఎస్యుఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రాజ నరేందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఉష, అపర్ణ, మాజీ కార్పొరేటర్ రాజేంద్రప్రసాద్ తదితరులున్నారు.



టైమ్స్ ఆఫ్ వార్త
since 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఉద్యమిస్తాం

**ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు సుమన్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




తెలంగాణ ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ నిర్దేశించిన ప్రణాళికకు అనుగుణంగా ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఉద్యమిస్తామని నిజామాబాద్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం గత 17 నెలలుగా ఎదురుచూస్తూ అనేక పర్యాయాలు కమిటీ సభ్యులతో రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రితో మంత్రివర్గ ఉప సంఘంతో అధికారుల కమిటీతో చర్చలు జరిపినప్పటికీ ముఖ్య మంత్రి, మంత్రులు స్పష్టమైన హామీలు ఇచ్చినప్పటికీ ఉద్యోగుల సమస్యలు ఇంకా పెండింగ్లో ఉండడం శోషనీయమని జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవో భవన్ నిజాంబాద్ లో ఏర్పాటు చేసిన జేఏసీ ప్రత్యక్ష సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో తెలిపారు ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం ఉద్యోగస్తుల పెండింగ్ బిల్లులు నెలకు 700 కోట్లు ఉద్యోగ లోకానికి చెల్లిస్తామని చెప్పినప్పటికీ నేటికి కార్యరూపం దాల్చకపోవడం, అలాగే ఎంప్లాయిస్ హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని చెప్పి నేటికీ చేయకపోవడం ఉద్యోగ లోకాన్ని నిర్లక్ష్యం చేస్తున్నట్టుగా భావిస్తున్నామన్నారు. అదేవిధంగా 1.7. 2023 నుంచి అమలు చేయాల్సిన నూతన వేతన సవరణ మాట ఎత్తకపోవడం అధికారుల కమిటీ టీజీజేఏసీ ఇచ్చిన 57 డిమాండ్లకు సంబంధించిన నివేదికను ఇంతకాలం బయట పెట్టకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం కాదా అని ప్రశ్నించారు. కొన్ని శాఖల్లో ఉద్యోగుల ఖాళీలను తగ్గిస్తూ డౌన్ సైజు చేయాలని చూడటం దుర్మార్గమని, కొత్త పోస్టులను సృష్టించే క్రమంలో ఖాళీలను కొత్త పోస్టులుగా అప్గ్రేడ్ చేస్తే సరిపోతుంది కనుక ముఖ్యమంత్రి యావత్ మంత్రిమండలి సభ్యుల ఆదేశాలను గౌరవించాల్సిన అధికారులందరూ ఉద్యోగులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారా అనే అనుమానం కలగకుండా ఉండాలంటే సమస్యలను వెంటనే పరిష్కరించాలి అని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. అందుకే ఉద్యోగుల జేఏసీ నిజాంబాద్ జిల్లా పక్షాన ప్రభుత్వాన్ని కోరుతున్న ఈ క్రింది ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

**జేఏసీ ప్రధాన సమస్యలు:**

క్యాబినెట్ సమావేశంలో ఆమోదించిన విధంగా రాష్ట్రస్థాయిలో నెలకు రూ.700 కోట్ల పెండింగ్ బిల్లులు క్రమం తప్పకుండా చెల్లించాలని, గత నెల 517 ఈనెల 700 కోట్లు మొత్తం 1217 కోట్ల బకాయిలు ఈ నెలలోనే చెల్లించాలని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను జులై నెలాఖరులోపే పూర్తి స్థాయిలో నిబంధనలను రూపొందించి అమలు చేస్తామని, తెలిపిన ప్రభుత్వ అధికారులు నేటికీ కార్యరూపం దాల్చలేదని, వెంటనే చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో కమిటీని వేసి విధివిధానాలను ఖరారు చేయాలని, పెండింగ్లో ఉన్న 5 డి ఏ లను తక్షణమే విడుదల చేయాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని, ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయుటకు తక్షణమే అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని, 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన 57 మెమో ద్వారా పాత పెన్షన్ అమలు చేయాలి కానీ నేటికీ కార్యరూపం దాల్చలేదు, ఇటీవల హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలని, పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని 51% ఫిట్మెంట్ అమలు చేయాలని, వివిధ కారణాలతో సస్పెండ్ అయిన ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, స్థానికత ప్రాతిపదికగా అదనపు పోస్టులు సృష్టించి జీవో 317 బాధితులకు న్యాయం చేయాల ని, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో నిబంధనలకు అనుగుణంగా పదోన్నతుల కమిటీలను సకాలంలో ఏర్పాటు చేసి, ప్రమో షన్లు ఇవ్వాలి అలాగే మిగతా పెండింగ్ సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని, నూతనంగా ఏర్పడిన మండలాలకు ఎంపీవో, ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలని, సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినంగా పాటిస్తూ, ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరుపుతాం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల జేఏసీ తమ సమస్యల పరిష్కారం కోసం 17 నెలలుగా వేచి చూసినప్పటికీ హామీలు మాత్రమే ఇచ్చిన ప్రభుత్వం ఇకనైనా ఆ హామీలన్నీ పరిష్కరించబడాలని కోరు తున్నాం అన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర జేఏసీ ఆదేశానుసారం సెప్టెంబర్ 1 తర్వాత ఉద్యోగ జేఏసీ జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసుకొని భవిష్యత్తు కార్యాచరణకు సిద్ధం కావలసి వస్తుందని టీజీజేఏసీ నిజామాబాద్ జిల్లా పక్షాన జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్ తెలియజేశారు. ఈ సమావేశానికి ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా కో చైర్మన్లు రమేష్ , ధర్మేందర్, శ్రీనివాస్, బీ. కృష్ణారెడ్డి, సురేష్, రవీందర్, వైస్ చైర్మన్ లు కే. రామ్మోహన్ రావు, నేతికుంట శేఖర్, ఫైనాన్స్ సెక్రటరీ జాకీర్ హుస్సేన్, టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గంగారం, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, ఎంప్లాయిస్ జేఏసీ సెక్రటరీలు జాఫర్ హుస్సేన్, అన్వర్ రఫీకి, వీరేందర్ సింగ్, వనమాల సుధాకర్, మారుతి, కార్యవర్గ సభ్యులు మాణిక్యం, ప్రవీణ్ కుమార్, రవీందర్, కృష్ణంరాజు, వినీత, నర్సయ్య, గంగాధర్, ఒమాజీ, శశికాంత్ రెడ్డి, సృజన్ కుమార్, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, మహేందర్, అతిక్, సూర్య ప్రకాష్, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా ఓబీసీ సాధన సమితి ఆధ్వర్యంలో ఓబిసి జాబితాలో 28 కులాలు..

**కేంద్రమంత్రి రాందాస్ బంధు అతవలె కృతజ్ఞతలు తెలిపిన, ఆకాంక్ష ఫౌండేషన్ అధ్యక్షుడు సి హెచ్వి రామారావు**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కార్యక్రమానికి ఎంత గానో సహకరించి, విజవంతం చేసిన మాజీ పార్లమెంటు సభ్యులు బి బి పాటిల్ కు కృతజ్ఞతలు తెలిపిన ప్రగతి శీల వీర శైవ సేవసమాజం. కాన్సిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో రెండు పర్యాయాలు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులుగా సేవలందించిన బీ బీ పాటిల్ అధ్యక్షతన, అధ్యక్షులు వెన్న ఈశ్వరప్ప ఆధ్వర్యంలో జరిగిన సెమినార్ లో ప్రగతిశీల వీరశైవ సేవా సమాజం తరపున ఉప కార్యదర్శి రేవణి జగదీష్ తెలంగాణ వీర శైవ లింగాయత్ ఫెడరేషన్ నాయకులు శివశ్రీ సతీష్ , బేడేకానీ హనుమంతు, సుభాష్ సర్కిల్ , మిగతా నాయకుల తరపున కేంద్రమంత్రికి మెమోరండం ఇవ్వడం జరిగింది. కేంద్ర సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ సహాయ మంత్రి, రాందాస్ బంధు అతవాలె , ప్రస్తుత రాజ్యసభ సభ్యులు, తె.ఓ.సా.స. ముఖ్య సలహాదారు, ఆర్. కృష్ణయ్య , తెలంగాణా పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ , రఘునందన్ రావు , డీ.కే. అరుణ , నగేష్ , కొండా విశ్వేశ్వర్ రెడ్డి , అసీఫాబాద్ ఎంఎల్ఏ, హరీష్ , కేంద్ర బీసీ కమీషన్ ఓబీసీ లలో చేర్చడానికి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన తుది జాబితాలో ఉన్న 28 కులాల ప్రతినిధులు పాల్గొని, సెమినార్ ను, దిగ్విజయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతం అయిన సందర్భంగా ప్రగతిశీల వీరశైవ సేవా సమాజం కార్యవర్గం బద్రీనాథ్, విజయలింగం,రేవని జగదీష్ లద్దే నాగరాజు, నవీన్ రామోజీ, ఆకాంక్ష ఫౌండేషన్ అధ్యక్షుడు సి హెచ్ వి రామారావు, జహీరాబాద్ మాజీ పార్లమెంటు సభ్యులు బీబీ పాటిల్ ని కలిసి ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్ఎంపీల హక్కుల సాధన కోసం పోరాడుతా

**ప్రజా ప్రతినిధులు సభ్యుల అండదండతో రాష్ట్రస్థాయికి తీసుకెళ్తా**

**కామారెడ్డి జిల్లా ఆర్ఎంపి, పీఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు డావిఠల్**

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / కామారెడ్డి




జిల్లావ్యాప్తంగా ఉన్న ఆర్ఎంపి, పిఎంపీల హక్కుల సాధన కోసం నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తానని కామారెడ్డి జిల్లా ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నిజ్జన విఠల్ అన్నారు. ఇటీవల నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్.ఎం.పి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్రంలోనే వెనుకబడిందనే విషయాన్ని తుడిచేసి ముందు వరుసలో నిలబెడతానని మాటిచ్చారు. తన పనితనాన్ని గుర్తించి జిల్లా వ్యాప్తంగా ఉన్న సభ్యులందరి అంగీకారం మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఆయన తెలిపారు. ఇందుకోసం ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానని అన్నారు. ముఖ్యంగా స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో సంఘ సభ్యుల అండ దండలతో ముందుకెళ్తానన్నారు. ఇంతటి అరుదైన గౌరవ అవకాశం ఇచ్చిన అందరికీ జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. అసోసియేషన్ ను బలపరిచేందుకు సభ్యులంతా సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. తెలియని విషయాలను తెలియజేయాలన్నారు. అయితే ఈ నూతన కార్యవర్గం ఏర్పాటు కోసం గత 30 రోజులుగా జిల్లాలోని అన్ని గ్రామాలు, మండలాల పరిధిలో తిరుగుతూ స్థానిక సమస్యలను పరిష్కరించుకుంటూ అందరినీ ఏకతాటిపైకి తెచ్చి ఈరోజు సంఘం ఐక్యతను చాటిందనే విషయాన్ని తెలిపేందుకు ఆయన సంతోషం వ్యక్తం చేస్తున్నాను అన్నారు. ఇదే సహాయ సహకారాలు ఎల్లవేళలా అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి. మాణిక్యం, కోశాధికారి రవీందర్ నేత తుమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ సంతాజిగారి గోపాలరావు, గౌరవ అధ్యక్షుడు పోలీస్ రాజేశ్వర్ రావు, రాష్ట్ర అధ్యక్షుడు నేతి రాజేశ్వరరావు, రాష్ట్ర ప్రధానకార్య బొల్లేపల్లి శ్రీనివాసరాజు, రాష్ట్ర మహిళా కార్యదర్శి ఈ. ఉదయ, గీత, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎస్. శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా ప్రధానకార్యదర్శి ధనరాజ్, వివిధ ప్రాంతాల సభ్యులు పాల్గొన్నారు.

# గానుగుబండలో నూతన రేషన్ కార్డుల పంపిణీ

**ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు రుద్ర రామచంద్రు**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం గానుగుబండ లో ఆగస్టు 2న ఎమ్మెల్యే మందుల సామిల్ ఆదేశానుసారం నూతన రేషన్ కార్డుల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు రుద్ర రామచంద్ర, డీలర్ పులి ముత్తయ్య చేతుల మీదగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులి ముత్తయ్య మాట్లాడుతూ గతంలో 153 మంది రేషన్ కార్డులు అప్లికేషన్ చేయగా అందులో 53 మందికి కొత్త రేషన్ కార్డులు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేశారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ రేషన్ కార్డు పొందాలని రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాలకు మరియు కొత్తగా పెళ్లయిన వారికి గతంలో లేషన్ కార్డు లేని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అవకాశమిచ్చిందని ప్రతి ఒక్కరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బోరా జలంధర్, మాజీ సర్పంచ్ చిటుకుల పద్మ, యూత్ అధ్యక్షుడు పంజాల సంతోష్ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సోషల్ మీడియా కార్యకర్తలు సమర్ధవంతంగా పని చేయాలి

**టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



సోషల్ మీడియా కార్యకర్తలు సమర్ధవంతంగా పని చేయాలని పార్టీ వాణిని ప్రజల్లో బలంగా వినిపించాలని టిపిసిసి ఉపాధ్యక్షులు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు.శనివారం ఆయన నియోజకవర్గానికి చెందిన సోషల్ మీడియా కార్యకర్తలతో కూకట్ పల్లి నియోజకవర్గ శ్రీహేమ దుర్గా భవన్లో గల కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమం సోషల్ మీడియా ద్వారానే ఎక్కువగా ప్రజలకు చేరుతుందని అలాంటి మీడియాను మీరు ఒక ఆయుధంలా ఉపయోగించి పార్టీ వాయిస్ ను ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలన్నారు. పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై అయన కమిటీ సభ్యులు నుండి సలహాలు సూచనలు తీసుకున్నారు. త్వరలోనే నియోజకవర్గానికి సంబంధించి కొత్త కమిటీని నియమిస్తామన్నారు...

# బీర్కూర్లో తల్లిపాల వారోత్సవాలు...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలోని అంగన్వాడి కేంద్రం ఐదు లో తల్లిపాల వారోత్సవాలు శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ సుమలత మాట్లాడుతూ బిడ్డకు పుట్టిన వెంటనే తల్లిపాలు తప్పనిసరి ఇవ్వాలని, అవి అమృతం లాంటివని ,ఎన్నో పోషక విలువలు ఉంటాయని, తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఇతర సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# సూర్యాపేట ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ

- తనిఖీ సమయంలో పలువురు డాక్టర్లు, సిబ్బంది విధులకు గైర్హాజరు
- సమయపాలన పాటించని డాక్టర్లు, సిబ్బంది పై ఆగ్రహం
- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేసే వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని లేన ట్లయితే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. విధులకు గైర్హాజరు కావడం, సమయపాలన పాటించకపోవడం వంటి వాటిని సహిం చబోమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మంచి వైద్యం అందిస్తారన్న నమ్మకంతో నిరుపేదలు ప్రభుత్వాసుపత్రులకు వస్తారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మెరుగైన వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ వైద్యులపై ఉందన్నారు.జిల్లా కలెక్టర్ ఆసుపత్రి తనిఖీ సమయంలో పలువురు డాక్టర్లు,సిబ్బంది అప్పటివరకు విధులకు హాజరు కాకపోవటం ,అలాగే కొందరు డాక్టర్లు, సిబ్బంది ఆలస్యంగా విధులకు రావడాన్ని కలెక్టర్ గమనించారు. ఓ పి రిజిస్టర్,డాక్టర్లు,సిబ్బంది హాజరు రిజిస్టర్,బయో మెట్రిక్ రిజిస్టర్లను కలెక్టర్ తనిఖీ చేశారు. గైర్హాజరైన, ఆలస్యంగా విధులకు వచ్చిన డాక్టర్లు,సిబ్బంది పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయా విభాగాల వారిగా ఇలాంటి వారి వివరాలతో నివేదిక సమర్పించాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రవణ్ కుమార్ ను ఆదేశించారు. విధులకు హాజరు కాని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఆసుపత్రిలోని జనరల్ వార్డ్, జనరల్ మెడిసిన్ వార్డ్, సర్జరీ వార్డ్ ,ఎమర్జెన్సీ ,సైక్రాటిక్ వార్డ్,తదితర వార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి రోగులతో ముఖాముఖి మాట్లాడారు. అత్యవసర చికిత్స విభాగంలో కిడ్నీ సమస్యతో బాధపడుతున్న రోగితో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఆరోగ్యం ఎలా ఉందని? అడిగి వివరాలను కనుక్కున్నారు. అనంతరం బ్లడ్ బ్యాంకును సందర్శించి బ్లడ్ బ్యాంకులో ఎన్ని యూనిట్ల రక్త నిలువలు ఉన్నాయని ఆరా తీశారు. నూతనకల్ మండలం ఎర్ర పహాడ్ గ్రామానికి చెందిన సువిన్ అనే బాలుడు ఆసుపత్రికి రాగా,ఆ బాలునితో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి ఎందుకు వచ్చావని? ఏం చదువుతున్నావని? ఏ పాఠశాలలో చదువుతున్నావని అడిగారు. జ్వరం కారణంగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చినట్లు సువిన్ కలెక్టర్ కు చెప్పాడు. ప్రభుత్వ ప్రధానాస్పత్రి సూపరింటెండెంట్ శ్రవణ్ కుమార్, ఆర్ ఎం ఓ విజయకుమార్, డాక్టర్లు విజయానంద్ ,లక్ష్మణ్ ,తదితరులు ఉన్నారు.

# బిక్స్ డైరెక్టర్ అవినీతిపై గవర్నర్కు ఫిర్యాదు

**టెండర్లలో అక్రమాలు... చర్యలు తీసుకోవాలి: విద్యార్థి సంఘాలు**




టైమ్స్ ఆఫ్ వార్త-కూకట్పల్లి

బిక్స్ డైరెక్టర్ సనగ శ్రీనివాసులు అవినీతిపై గవర్నర్కు జేఎన్టీయూ విద్యార్థి సంఘాలు ఫిర్యాదు చేశాయి. టెండర్లో అక్రమాలు, గుత్తేదారులతో కుమ్మక్కు, మెస్ కాంట్రాక్టుల్లో అవినీతి జరిగినట్టు ఆరోపించారు. పురుగులున్న భోజనం ఇచ్చిన ఏజెన్సీలకే మళ్లీ టెండర్లు ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే... ఇటీవల నిర్వహించిన మెస్ టెండర్లో భారీ స్థాయిలో అవినీతి జరిగిందని విద్యార్థులు ఆరోపించారు. వాయిస్ రికార్డులు, ఫిర్యాదులుండి కూడా యూనివర్సిటీ స్పందించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పాలేరు టెండర్లోనూ అక్రమాలు జరిగినట్టు తెలిపారు. భవనాల పరిస్థితి, మౌలిక వసతుల లోపాలు, విద్యార్థుల భద్రతపై డైరెక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పలుమార్లు సమస్యలపై స్పందించినా చర్యలు తీసుకోవడంలేదని చెప్పారు.బిక్స్ డైరెక్టర్ను పదవి నుంచి తొలగించాలి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి, భవిష్యత్తులో అవినీతికి అవకాశం లేకుండా గట్టి నిబంధనలు అమలు చేయాలి ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ఎస్. కరుణాకర్ రెడ్డి , అశోక్ గౌడ్, తేజ అంబటి., జవ్వాజి దిలీప్. ఎర్రవల్లి జగన్.భాను ప్రకాష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు..

TIMES OF VARTHA (02-08-2025)MADK12_times of varha main (13-2).qxd 8/3/2025 5:39 AM Page 6



# విద్య, వైద్య రంగాల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు

**రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలను బలోపేతం చేసి అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. శనివారం జిల్లాలోని మందమర్రి మండలం రామకృష్ణాపూర్ లోని కాకతీయ కాలనీలో ఆధునీకరించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి ఏ భాస్కర్, జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య లతో కలిసి ప్రారంభించి, విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు అందజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో వన మహోత్సవం-2025 కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సతీష్ కుమార్, క్యాతన్ పల్లి మున్సిపల్ కమీషనర్ గద్దె రాజు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ మాట్లాడుతూ, మనిషి జీవితంలో విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, ప్రతి ఒక్కరు చదువుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు ఇతర సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యా రంగ అభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలోని ఒక్కొక్క నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, చెన్నూరు నియోజకవర్గ పరిధిలోని సోమనపల్లిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, సొంత స్థలం కలిగి ఉండి అర్హత గల వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేసి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లు అందించడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందిస్తుందన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని, ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంలో 5 లక్షల రూపాయల పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచడంతో పాటు మరిన్ని రకముల వైద్య సేవలను అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన లబ్దిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్, ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులందరికీ 3 నెలలకు సరిపడా సన్నబియ్యం ను ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాలలో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు జమచేసి పెట్టుబడి సాయం అందించడం జరిగిందన్నారు. జిల్లాలో వెనుకబడిన తరగతుల వసతి



గృహం, పలు పాఠశాలలలో భోజనశాల, వంట శాల ఏర్పాటు కొరకు అందిన ప్రతిపాదనలు పరిశీలించి త్వరలోనే అనుమతించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రస్తుతం 70 శాతం మంది విద్యార్థులు తరగతులకు హాజరవుతున్నారని, విద్యార్థుల హాజరు శాతాన్ని 100 శాతానికి పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో 7 వేల మంది పిల్లలు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో చేరారని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలను కల్పించిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపడుతున్నామని, ప్రభుత్వ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచడంతో పాటు ఆసుపత్రులలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డుల కొరకు అందిన 3 వేల 967 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత కలిగిన 3 వేల 220 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని తెలిపారు. అనంతరం అర్హత గల లబ్దిదారులకు రేషన్ కార్డుల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో పలువురు ఎస్సైల బదిలీ

టైమ్స్ ఆఫ్ వార్త – సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లాలో పలువురు ఎస్సై లను బదిలీ చేస్తూ మల్టీ జోన్ 2 ఇంఛార్జ్ డిఐజి తఫ్సీర్ ఇక్బాల్ ఉత్తర్వులు జారీ చేశారు. నూతనకల్ ఎస్సై ప్రవీణ్ కుమార్ ను జోన్ 5 యాదాద్రికి, కోదాడ టౌన్ ఎస్సై సైదులు ను సూర్యాపేట కు, విఆర్ లో ఉన్న హనుమాన్ ను కోదాడ టౌన్ పిఎస్ కు, కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేశం ను విఆర్ సూర్యాపేట కు, అంజిరెడ్డి విఆర్ నుండి కోదాడ ట్రాఫిక్ పిఎస్ కు, మహేంద్రనాథ్ విఆర్ నుండి సూర్యాపేట ఒకటవ పట్టణ పిఎస్ కు, బి.యాదవేందర్ రెడ్డి విఆర్ నుండి సిసిఎస్ సూర్యాపేటకు, ఎస్.రాంబాబు విఆర్ నుండి డిఎస్బి సూర్యాపేట, ఎం.ఆంజనేయులు విఆర్ నుండి డిఎస్బి సూర్యాపేట, ఎం.అనిల్ రెడ్డి విఆర్ నుండి సిసిఎస్ సూర్యాపేట, ఏ.తేజస్విని విఆర్ నుండి సిసిఎస్ సూర్యాపేట, ఏ.ఝాన్సీ రాణి విఆర్ నుండి డిఎస్బి సూర్యాపేట, ఆర్. దాక్యా నాయక్ విఆర్ నుండి సిసిఎస్ సూర్యాపేటకు బదిలీ అయ్యారు.

## ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు..

## రూ.10 లక్షల జరిమానా

ఇంట్లో పని మనిషిపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన కేసులో హాసన మాజీ ఎంపీ 34 ఏళ్ల ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు పడింది. బెంగళూరు లోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం ఈ శిక్ష ఖరారు చేసింది. ఇటీవల విచారణను పూర్తి చేసిన న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే .. రేవణ్ణను శుక్రవారం దోషిగా తేల్చగా, తాజాగా శనివారం ఈ శిక్షతోపాటు రూ.10 లక్షల జరిమానా ప్రకటించారు. అంతకు ముందు ఇదే కేసులో తనకు తక్కువ శిక్ష వేయాలంటూ న్యాయమూర్తిని మాజీ ఎంపీ వేడుకున్నాడు. ఆ సమయంలో బిగ్గరగా ఏడ్చాడు. తానేమీ తప్పు చేయలేదని, తాను రాజకీయాల్లో వేగంగా ఎదగడమే తాను చేసిన తప్పని సమర్థించుకున్నాడు . తాను బీఇ మెకానికల్ విద్యార్థినని, ఎప్పుడూ మెరిట్‌పై ప్యాసయ్యే వాడినని కోర్టుకు చెప్పుకున్నాడు. “ అనేకమంది మహిళలపై తాను అత్యాచారం చేశానని వారు చెబుతున్నారు. ఆ మహిళలకు సంబంధించి ఎవరూ ముందుకు వచ్చి తమకు తాము ఫిర్యాదు చేయలేదు. గత ఏడాది లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆరు రోజులు ముందుగా వారు వచ్చారు. ప్రాసిక్యూషన్ వైపు వారిని తమ ప్రయోజనం కోసం ముందుకు తీసుకొచ్చి వారిచే ఫిర్యాదు చేయించారు” అని రేవణ్ణ కోర్టు ముందు వివరించాడు. ఈ కేసులో బాధితురాలు తన భర్తతోసహా ఎవరికీ ఫిర్యాదు చేయలేదు. కొన్ని వీడియోలు వైరల్ కావడంతో ఆమె ఫిర్యాదు చేసింది. ” అని ఆరోపించాడు. కోర్టు తీర్పును తాను శిరసావహిస్తానని చెప్పాడు. “ నాకు కుటుంబం ఉంది. ఇప్పటికి ఆరు నెలలుగా నా తల్లిని , తండ్రిని చూడలేదు. దయచేసి నాకు తక్కువ శిక్ష విధించండి. ” అని కోర్టును వేడుకున్నాడు. ఆగస్టు 1న తీర్పు ప్రకటించిన తరువాత కూడా ప్రజ్వల్ కన్నీరుమున్నీరుగా విలపించాడు. న్యాయస్థానం నుంచి బయటకు వచ్చిన అనంతరం వెక్కివెక్కి ఏడ్చాడు. కేఆర్ నగర్‌కు చెందిన మహిళ 2024 ఏప్రిల్ 28న హొళెనరసీపుర ఠాణాలో ప్రజ్వల్ రేవణ్ణపై ఫిర్యాదు చేయడంతో ఆయనపై అత్యాచారం కేసు నమోదు చేసింది. గన్నిగడ ఫాంహౌస్‌లో తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు (47) తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో 378(2) కె, 376(2)(ఎన్) 354ఎ,354 బి, 354 సి, తదితర వివిధ సెక్షన్ల కింద కేసు నమోదైంది. 2024 సెప్టెంబర్‌లో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్ ) ఈ కేసు దర్యాప్తుపై 113 సాక్షాలతో 1632 పేజీల ఛార్జిషీట్‌ను దాఖలు చేసింది

## శ్రీ కంఠమహేశ్వర సురమాంబ ఆలయంలో చేతిపంపు ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



నామవరంలో శ్రీ కంఠమహేశ్వర సురమాంబ ఆలయంలో బోరు, చేతిపంపు పిటింగు చేయడం జరిగింది .దాత శ్రీ శ్రీ శ్రీ శ్రీనివాస రైస్ మిల్ ఎండి శ్రీ సయ్యద్ రఫీ ఉమరాణి , దంపతులు. ఈ కార్యక్రమంలో గౌడ పెద్దలు బండి రామ్మూర్తి, నర్సంశెట్టి కోటేశ్వరరావు, బండి ఉపేందర్ ,గోద వెంకన్న గోద దుర్గారావు ,గోద ప్రసాద్,గోద గోపీచంద్ ,కొల్లి రామారావు పాల్గొన్నారు .ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న శ్రీ శ్రీ శ్రీ శ్రీనివాస రైస్ మిల్ ఎండి సయ్యద్ రఫీ, ఉమరాణి దంపతులకు గౌడ పెద్దలు పేరుపేరునా వాళ్లకు కృతజ్ఞతలు తెలిపినారు.

## రాములమ్మ చిత్రపటానికి నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని



చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలో పొట్ల రాములమ్మదశ దిశ కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి వారి కు టుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ జేసిన చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పెంట్యాల పుల్లయ్య , చింతకాని మండల బిఆర్ఎస్ కార్యదర్శి శ్రీ బొడ్డు వెంకట రామయ్య ,చింతకాని మాజీ వైస్ ఎంపీపీ శ్రీ గురుజాల హనుమంతరావు , మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా నాయకులు మంకెన రమేష్ , చింతకాని సొసైటీ డైరెక్టర్ శ్రీ తాత ప్రసాద్, బిఆర్ఎస్ ప్రొద్దుటూరు గ్రామ శాఖ అధ్యక్షులు పాపినేని రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలను చదివించాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



ఆడపిల్లలను చదివించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రసూల్ బి అన్నారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో శనివారం బేటి బచావ్ బేటి పడావ్ కార్యక్రమం నిర్వహించారు. బోధన్ పట్టణంలోని లయన్స్ కంటి ఆసుపత్రి సమావేశ భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా డాటా ప్రో ఎడ్యుకేషన్ స్కిల్ డెవలప్మెంట్ వారి ద్వారా జడ్పీహెచ్ఎస్ బీటీ నగర్, తట్టికోట్,షక్కర్ నగర్, రాకసిపేట్, కల్దుర్కి, పెగడపల్లి ,జలాల్పూర్, వర్ని వడ్డేపల్లి, కోటగిరి,హంగర్గ ఫారం, రెంజల్, దుపల్లి, బాలికలకు ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ ట్రైనింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్.కె రసూల్ బి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి బేటి బచావో బేటి పడావో కార్యక్రమం యొక్క ఉద్దేశం, ఆడపిల్లల ప్రాముఖ్యత, లింగ వివక్షత, ఆల్ టోల్ ఫ్రీ నెంబర్స్, లైఫ్ లో ఎదురయ్యే సమస్యలను ఎలా ఎదుర్కోవాలో వివరించారు. సరైన టైంలో సరైన నిర్ణయం ఎలా తీసుకోవాలి అనే విషయాల పైన పిల్లలకి అవగాహన కల్పించారు. డాటా ప్రో ఎడ్యుకేషన్ స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీహరి కౌన్సిలింగ్ ,సైకాలజిస్ట్ పిల్లలకి చైల్డ్ రైట్స్, స్కిల్స్ డెవలప్మెంట్,కెరీర్ గైడెన్స్, పబ్లిక్ స్పీకింగ్, కెపాసిటీ బిల్డింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, జెండర్ ఈ క్వాలిటీ, పోక్సో ఆక్ట్, పబ్లిక్ స్పీకింగ్,పర్సనాలిటీ డెవలప్మెంట్, బై స్టాండర్డ్ ఇంటర్వెన్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మ, సూపర్వైజర్స్ నందిని,రాధిక, శ్రీలత,మనీ,గోపి లక్ష్మీ, కొమరవ్వ, విజయరాని,సౌజన్య, గంగావేణి గారు, సావిత్రి, ఆసియా, జూనియర్ అసిస్టెంట్ అర్జున్, డాటా ప్రో డిస్టిక్ కో ఆర్డినేటర్ లహరి, స్కూల్ టీచర్స్, అంగన్వాడీ టీచర్స్, డిహెచ్ డబ్ల్యు టీం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో జిల్లా క్రీడాకారుల ప్రతిభ అభినందనీయం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



హైదరాబాద్ లోని షేక్ పేట్ లో జూలై 25 నుండి 27 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో జిల్లా క్రీడాకారుల ప్రతిభ అభినందనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి, ఖేలో ఇండియా బాక్సింగ్ కోచ్ రాజేష్ లతో కలిసి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో ఖేలో ఇండియా బాక్సింగ్ క్రీడాకారులు బి అనురాగ్ -బంగారు పతకం, ఎం అశ్వద్ -వెండి పతకం, బి రుత్విక్ కుమార్, జి శ్రీనాథ్ లు కాంస్య పతకాలు సాధించి, ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఆగస్టు 6 నుండి ఆగస్టు 15 వరకు ఉత్తర ప్రదేశ్ లోని నోయిడా లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన బి అనురాగ్, రాష్ట్ర టీమ్ కోచ్ గా ఎంపికైన ఖేలో ఇండియా బాక్సింగ్ కోచ్ సిహెచ్ రాజేష్ లు జాతీయస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో మోసం చేసిన నర్రా సాయిలును వెంటనే అరెస్ట్ చేయాలి

**ఎంఆర్పీయస్ కామారెడ్డి జిల్లా ఇంచార్జి మంతని సామ్యేల్ మాదిగ..**

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన నల్లజేరు జ్యోతిని ప్రేమ పేరుతో మోసం చేసిన అదే గ్రామానికి చెందిన నర్రా సాయిలు అనే నాయకున్ని వెంటనే అరెస్ట్ చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీయస్) కామారెడ్డి జిల్లా ఇంచార్జి మంతని సామ్యేల్ డిమాండ్ చేశారు. బీర్కూర్ మండల కేంద్రంలోని నల్లజేరు జ్యోతి ఇంటికి శనివారం వెళ్లి ఆమెకు తమ మద్దత్తును తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నల్లజేరు జ్యోతిని తెలిసీ తెలియని వయసులో అంటే కేవలం పదిహేను, పదహారు ఏళ్ల వయసులో ప్రేమ పేరుతో మోసం చేసి, పదహారు ఏళ్ల తరువాత ఒక బాబు ఉండగా వదిలించుకోవాలని చూస్తున్న ఆ మూర్ఖుడినివదిలేది లేదన్నారు. బాధితురాలు జ్యోతిని కులంపేరుతో దూశించి పదిరోజులైనావారిపైతీసుకోకపోవడంఅన్యాయమని, ఎస్సీ, ఎస్టీఅట్రాసిటీకేసు నమోదైన నలుగురిని వెంటనే అరెస్టుసి,రిమాండ్కుతరలించాలని అయన డిమాండ్ చేశారు. జ్యోతికి న్యాయం జరిగే వరకు ఎంఆర్పీయస్ ఆమెకు అండగా ఉండి, పోరాటం చేస్తుందని అయన పేర్కొన్నారు. నర్రా సాయిలుపై కేవలం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు, గృహ హింస కేసు మాత్రమే నమోదయ్యాయని, అదనంగాఫోక్సోకేసు,హత్యాయత్నం కేసులు సైతం నమోదు చేయాలని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీయస్ నాయకులు పెద్దారం గంగారాం, మెక్క శివరాజ్, బొజ్జ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## రేపు ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం మోస్రా, చందూర్, మండల కేంద్రాల్లో నూతనంగా నిర్మించిన మండల పరిషత్ భవనం, గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించనున్నారు. రాష్ట్ర మంత్రి సీతక్క, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు లు ముఖ్య అతిథులు హాజరవుతున్నారని వర్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఏఎంసీ చైర్మన్ సురేష్ బాబా తెలిపారు. వర్ని, చందూర్, మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, అందరూ సహకారంలో హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పీఎం కిసాన్ నిధులు విడుదల...

**మోడీ ప్రసంగాన్ని వీక్షించిన రైతులు**

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ



భారత దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ శనివారం వారణాసిలో పీఎం కిసాన్ 20 వ విడత రైతులకు ఆర్థిక సహాయం నిధులు విడుదల కార్యక్రమాన్ని ఆర్భాటంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించడానికి బాన్సువాడ నియోజకవర్గం నసరుల్లాబాద్ మండలంలోని మిర్జాపూర్ క్లస్టర్ రైతు వేదికలో ఏ ఈ ఓ గ్రీష్మ ఆధ్వర్యంలో వారి ఆహ్వానం మేరకు బిజెపి కామారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ సున్నం సాయిలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, రైతులు, బిజెపి కార్యకర్తలు అందరితో కలిసి ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగాన్ని వీక్షించడం జరిగింది. అనంతరం మిర్జాపూర్ క్లస్టర్ లో బదిలీపై విచ్చేసి నూతనంగా విధులు నిర్వహిస్తున్న గ్రీష్మ ని శాలువాతో సన్మానం చేయడం జరిగింది. దీంతోపాటు రైతు వేదిక ప్రాంగణంలో మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయజనతా పార్టీ మిర్జాపూర్ బూత్ అధ్యక్షులు సంతోష్, మండల సీనియర్ నాయకులు అనుసూరి శ్రీనివాస్, అరిగె నారాయణ, గొడిసెల యాదగిరి గౌడ్, కంది పెద్ద మల్లేష్, ఉల్లెంగ గోపి, ఉల్లెంగ పర్వయ్య, బల్వీర్ సింగ్, సాయిలు, లక్ష్మణ్, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**సొసైటి చైర్మన్ మైనేని నారాయణ**

**పాల్గొన్న మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామకృష్ణ**

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



మండల పరిధిలోని రావినూతల గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు షేక్ అబ్బాస్ అలీ ఇంటికి శుక్రవారం రావినూతల సొసైటీ అధ్యక్షులు మైనేని నారాయణ, మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వట్టి కొండ రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లూరి రవి, కొబ్బరి కాయ కొట్టి శంకు స్థాపన చేశారు, పేదల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క, అందిస్తారని తెలిపారు, మొదటి దశలో నిర్మించే ఇళ్ల లబ్ధిదారులు త్వరగా నిర్మాణం చేపట్టి పూర్తి చేయాలని సూచించారు, పేదలకు కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు, ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు బంధం సైదులు,సిపిఎం పార్టీ నాయకులు గోపి డాక్టర్, చేబ్రోలు మల్లికార్జునరావు, ఖమ్మం జిల్లా మైనార్టీ జనరల్ సెక్రెటరీ ఎస్కే జానీ, ఎస్ కే బాబా, ఎస్.కె నాగుల్ మీరా, ఎస్ కే జానీ,ఎస్.కె అబ్బాస్ అలీ, ఆరోన్,ఎస్కే షరీఫ్, ఎస్.కె వహీదా తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
03-08-2025


# పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

**రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**

**యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో వనమహోత్సవం**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. పట్టణంలోని వెంకటేశ్వర టెంపుల్ సమీపంలోని రహదారి పక్కన శనివారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవా కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. ప్రస్తుత కాలంలో వాతావరణ కాలుష్యం చాలా పెరిగిందని, మొక్కలు నాటడం వల్ల వాతావరణ కాలుష్యాన్ని చాలా వరకు అరికట్టవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, యువజన కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్, అరుణ్, నేరటి వెంకటేష్, మాయ తిరుపతి, రవి కిరణ్, శశిధర్, ఒజ్జ గణేష్, చోటు, రాజేష్, రహీం, సతీష్, కిరణ్, జావీద్, అర్జున్, చింటూ, కాంగ్రెస్ నాయకులు సోత్కు సుదర్శన్, మంద తిరుమల్ రెడ్డి, గుడ్ల రమేష్, పైడిమల్ల నర్సింగ్, పుల్లూరి లక్ష్మణ్, ఆకారం రమేష్, ఎర్ర రాజు, సంగీ సంతోష్, సట్ల సంతోష్, గడ్డం రజిని, బత్తుల సరిత, శ్రీలత, హఫీజ్, ఉదయ్, మెప్మా ఆర్పి లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సదుపాయాలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**






టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజల కోసం మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించి, సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించి, వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటువ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వార్డులు, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం మండల తహశీల్దార్ సతీష్ కుమార్ తో కలిసి మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం, ఆదర్శ పాఠశాలలను సందర్శించి, వంటశాల, మూత్రశాలలు, తరగతి గదులు, హాజరు పట్టికలు, పరిసరాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ, అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి, నాణ్యమైన విద్యాబోధన అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి, వివిధ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి పఠనా సామర్థ్యాలను తెలుసుకున్నారు. అనంతరం మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన భూ సమస్యల సంబంధిత దరఖాస్తులను రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వివిధ రకాల ధృవపత్రాల మంజూరు కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి, నిర్ణీత గడువులోగా జారీ చేయాలన్నారు. అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మా భూమి రథయాత్రలో భాగస్వాములు కావాలి

**రథయాత్ర కరపత్రల ఆవిష్కరణ**




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

బీసీ, ఎస్సీ, ఎస్టీ ల రాజ్యాధికారం కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో డాక్టర్ విశారదన్ మహారాజ్ నిర్వహిస్తున్న లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర ఆదిలాబాద్ జిల్లాలో ప్రారంభమై, ఆగస్టు 6న జిల్లాకు రావడం జరుగుతుందని, ఈ రథయాత్రలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని బీసీ, ఎస్సి, ఎస్టి జేఏసీ నాయకులు కోరారు. శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహం వద్ద రథయాత్ర కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆగస్టు 6న పాత కలెక్టర్ కార్యాలయం సమీపంలోని భవన నిర్మాణ సంఘం ఫంక్షన్ హాల్ లో జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ ఆవిర్భావ సభను నిర్వహించడం జరుగుతుందన్నారు. బహుజన మేధావులు, విద్యావంతులు, కార్మికులు, కర్షకులు, వివిధ సంఘాల నాయకులు ఈసభకు హాజరై, రాజ్యాధికార సాధన కోసం నిర్వహించే సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏదునూరి రమేష్, మంచర్ల సదానందం, జంగంపల్లి రామస్వామి, నందిపాటి రాజు, రేగుంట రాకేష్, తాళ్లపల్లి చంద్రశేఖర్, గుడిసెల సురేందర్, జనం పెల్లి వెంకటేష్, జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, బీసీ నాయకుడు గజెల్లి వెంకన్న ,శాఖపురి భీమ్సేన్, బిక్షపతి, చంద్రమౌళి, అశోక్, గుండా రాయమల్లు, వేముల అశోక్, ఆరెందుల రాజేశం, అంకం సతీష్ లు పాల్గొన్నారు.

# ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా మహిళా నూతన కమిటీ ఎన్నిక

**జిల్లా మహిళా అధ్యక్షురాలుగా బండ శాంకరి**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని సీఈఆర్ క్లబ్లో శుక్రవారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహిళ జిల్లా సమావేశం నిర్వహించి, జిల్లా మహిళా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు లు ముఖ్య అతిథిలుగా హాజరు కాగా, కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు నేరువట్ల రాజలింగు అధ్యక్షత వహించారు. ఈసమావేశంలో జిల్లా మహిళా నూతన కార్యవర్గాన్ని ప్రకటించి, నియామక పత్రాలు అందజేశారు. సంఘం మహిళ జిల్లా గౌరవ అధ్యక్షురాలుగా సుంకరి లక్ష్మి, అధ్యక్షురాలుగా బండ శాంకరి, ఉపాధ్యక్షురాలుగా ఇడుగురాల పద్మజ, ఉప్పులేటి గోపిక, భాస్కరీ సునీత, సుహాసిని, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గొట్టె స్వర్ణ, సంయుక్త కార్యదర్శులుగా దరిపల్లి స్వరూప, దుర్గం భాగ్యలక్ష్మి, ఆవునూరి కవిత, సమీండ్ల లక్ష్మి ప్రచార కార్యదర్శులుగా పులిపాక భాగ్యలక్ష్మి, గాజుల స్వర్ణ లత, సల్లూరి భవాని, సునత్కారి మాధురి, జిల్లా కోశాధికారిగా రేండ్ల రుక్మిణి, జిల్లా కార్యవర్గ సభ్యురాలుగా కట్ల భాగ్యలక్ష్మి, సురమళ్ళ జ్ఞానలీల, దాసరి శోభారాణి లను నియమితులయ్యారు. మహిళా విభాగం నూతన అధ్యక్షురాలు బండ శాంకరి మాట్లాడుతూ, జాతీయస్థాయిలో మహిళా బిల్లును ప్రవేశపెట్టి అమలు కోసం మద్దతు ఇచ్చిన మొట్టమొదటి రాజకీయవాది బాబాసాహెబ్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. మహిళలకు విద్య, సామాజిక, ఆర్థిక రంగాల్లో సమాన హోదా కల్పించి, వారిని ముందుకు తీసుకురావాల్సిన అవసరం ఉందని, తెలిపిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని, మహిళలకు వారసత్వం ఆస్తి హక్కులు కల్పించి, పునర్వివాహ చట్టాన్ని తీసుకొచ్చిన వ్యక్తి అంబేద్కర్ కొనియాడారు. అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని అంబేద్కర్ యువజన మహిళా విభాగం కృషి చేస్తుందన్నారు.

# రైతులపై అటవీశాఖ దౌర్జన్యాలు నిలిపివేయాలి

**రాష్ట్ర మంత్రి వివేక్ కు వినతి పత్రం**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




దసలిపట్టు పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న రైతులైన ఆదివాసీలను, పేదలను అటవీశాఖ అధికారుల దాడుల నుండి రక్షించి, జీవించే హక్కు కల్పించాలని సిపిఎం, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం(టిఏజిఎస్) నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం నియోజకవర్గంలో పర్యటించిన రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చెన్నూరు, బెల్లంపల్లి నియోజకవర్గాల్లో సుమారు 1000 మందికి పైగా ఆదివాసీలు, పేదలు మూడు తరాలుగా అడవి పై ఆధారపడి, అడవిలోని మద్ది చెట్ల పైన పట్టుపురుగులు పెంచి, ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా ఎంతో కృషి చేస్తున్నారన్నారు. దేశంలోనే మంచి నాణ్యత కలిగిన పట్టుదారం చెన్నూరు కేంద్రాల నుండి అందిస్తున్నారని, దీనితో ప్రభుత్వానికి సైతం అదనపు ఆదాయం లభిస్తుందని తెలిపారు. దసలి పై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీ, పేదలకు వేరే ఇతర ఆదాయం మార్గాలు లేవని, కనీసం వ్యవసాయ భూమి సైతం లేదని, పట్టుపురుగుల పెంపకం వారి ప్రధాన జీవనాధారమని తెలిపారు. అటువంటి ఆదివాసీలను, పేదలను అడవిని ధ్వంసం చేస్తున్నారనే నెపంతో వారు వేసిన పట్టుపురుగులను చెట్లపై నుండి కింద పడేయడం, పట్టుపురుగులు చనిపోయేలా చేయడం, నీటిలో పడేయడం, వాటిని కాపాడేందుకు అడవికి వెళ్ళిన రైతులను కిడ్నాప్ చేసి, ఫారెస్ట్ కార్యాలయాల్లో బంధించి, వేధింపులకు గురి చేయడం చేస్తున్నారని ఆరోపించారు. దీంతో దీనిపైన జీవించిన వారు ఊరు విడిచిపెట్టి, వలసలు వెళ్లే స్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2006 చట్టం ప్రకారం అడవి పై జీవిస్తున్న ఆదివాసులకు రక్షణ కల్పించి, ఆదివాసి, పేదలను వేధిస్తున్న అడవి శాఖ అధికారులపై చర్యలు తీసుకొని, దసలి పట్టు పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న వారి ఉపాధిని కాపాడాలని, అటవీశాఖ దౌర్జన్యాలను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, టిఏజిఎస్ జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం, ఐద్వా జిల్లా కార్యదర్శి ఉమారాణి, ఆదివాసి నాయకులు జయశ్రీ, సడన్ సమ్మక్క, పంగిడి జ్యోతి, రాజేశ్వరి, రాజేందర్, రమాదేవి, దసలి రైతులు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇల్లే టార్గెట్.. బీర్కూర్లో రెండు చోట్ల చోరీ...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ దొంగలు రెచ్చిపోతున్నారు. నిజామాబాద్ జిల్లాలోని బీర్కూర్ మండల కేంద్రంలో ఒకేరోజు రెండు ఇంటింటి దొంగతనాలు చోటుచేసుకున్నాయి. బాధితులు సాయవ్వ, విజయలక్ష్మిలు ఇంటికి తాళాలు వేసి గ్రామానికి బయటకు వెళ్లగా, ఇదే అవకాశంగా మార్చుకున్న దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. పక్క ఇళ్లకు బయట నుంచి గొళ్లాలు పెట్టి, నిశ్శబ్దంగా ఇంట్లోకి చొరబడి, సాయవ్వ ఇంటి నుంచి రూ. 2,000, విజయలక్ష్మి ఇంటి నుంచి రూ. 20,000 నగదు దొంగిలించారని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. తాజాగా జరిగిన ఈ ఘటన స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఇటీవల సిరికొండ మండలంలోని గడ్కోల్ లో కూడా వరుస దొంగతనాలు జరగడం మరవకముందే, బీర్కూర్లో కూడా మళ్లీ ఇలాంటి సంఘటనలు జరగడం పోలీసుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నించేదిగా మారింది.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తు చేసుకోవాలి

**తాసిల్దార్ కిషోర్ శర్మ**

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద దరఖాస్తు చేసుకోవాలని నాగారం మండల తాసిల్దార్ హరి కిషోర్ శర్మ తాసిల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ NFBS కింద దరఖాస్తు చేసుకునే వారు 18ది59 సంవత్సరాల వయసు ,12-04-2017 తరువాత భర్తలు మరణించిన స్త్రీ లకు కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 20 వేల రూపాయలు నగదు జమ చేయడం జరుగుతుంది. లబ్ది పొందాలి అనుకుంటే, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ,కులం సర్టిఫికెట్స్ భర్త మరణ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు అకౌంట్ జిరాక్స్, 2 ,apm వద్దనుండి ఎన్ఓసి , నోటరీ ,పాస్ ఫోటోలను జతపరచి ధరఖాస్తును తాసిల్దార్ కార్యాలయం అందజేయాలని అని అన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి, చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి దుర్గం అశోక్, కోటపల్లి మండల ఎన్నికల కన్వీనర్ మంత్రి రామయ్య, భీమారం మండల ఎన్నికల ప్రబారి కాసెట్టి నాగేశ్వరరావు లు తెలిపారు. కోటపల్లి మండల బిజెపి పార్టీ బిజెపి అధ్యక్షురాలు పెద్దింటి స్వప్న పున్నం చంద్ అధ్యక్షతన శుక్రవారం కోటపల్లి మండలంలోని అలుగామా ఎంపీటీసీ పరిధిలోని పుల్లగామ గ్రామంలో బిజెపి నాయకుడు పూజారి వెంకటస్వామి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలపై రచ్చబండ కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు వివరించారు. గత 11 సంవత్సరాల కాలంలో దేశం వ్యవసాయ రంగం, పరిశ్రమలు, పల్లె ప్రగతి, వైకుంఠధామాలు, స్ట్రీట్ లైట్లు, ఆయుష్మాన్ భారత్, సుకన్య యోజన ,ఉజ్వల గ్యాస్ సిలిండర్, ఉచిత బియ్యం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, డ్రైనేజీలు ,ఉపాధి హామీ పని, ప్రధానమంత్రి సడక్ యోజన, మరుగుదొడ్లు, రైతులకు ఎకరాకు రెండు వేల రూపాయల చొప్పున సంవత్సరానికి 6000 రూపాయలు, మోడీ బంధు, సబ్సిడీ మందు బస్తాలు, ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి చాలా ఉన్నాయని తెలిపారు. అభివృద్ధి ప్రతి గడపకు చేరాలనే ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని, రాబోయే రోజుల్లో డబుల్ ఇంజన్ సర్కారు తీసుకురావాలని, దానితో గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షులు, మండల నాయకులు, పుల్లగామ గ్రామ రైతులు, మహిళలు, యువత పాల్గొన్నారు.

# మోడల్ పాఠశాలలో పిజిటి పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ(మోడల్) పాఠశాలలో గంటల ప్రాతిపదికన భర్తీ చేయనున్న సివిల్ పిజిటి పోస్టుల భర్తీకై అర్హులైనా, ఆసక్తి కల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగలరని పాఠశాల ప్రిన్సిపాల్ సార తస్నీమ్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎంఏ పొలిటికల్ సైన్స్, బిఈడి పూర్తిచేసిన ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటా ఫారంతో పాటు సంబంధిత విద్యార్హతల జిరాక్స్ కాపీలతో ఆగష్టు 5లోపు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

TIMES OF VARTHA (02-08-2025)MADK12_times of varha main (13-2).qxd 8/3/2025 5:39 AM Page 8



# లేగ దూడపై చిరుత దాడి...





- భయాందోళనకు గురవుతున్న ప్రజలు...
- ఘటన స్థలాన్ని పరిశీలించిన అధికారులు...
- అప్రమత్తంగా ఉండాలని సూచన...

టైమ్స్ ఆప్ వార్త - ఎడపల్లి / నవీపేట్

దూడపై ఓచిరుత దాడి చేసిన ఘటన నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలం మహంతం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. నవీపేట్ మండలం మహంతం గ్రామశివారులో నరేష్ కు చెందిన పొలం కొట్టంలో కట్టిన ఒక లేగ దూడ గాయాంతో చనిపోయింది.దీంతో అనుమానముతో ఫారెస్ట్ అధికారులకు ఫిర్యాదు చేయగా సెక్షన్ ఆఫీసర్లు ఖుతుబుద్దీన్, జహుర్,బిట్ ఆఫీసర్లు వచ్చి పరిశీలించారు. చిరుతపులి ఆనవాళ్లు కనిపించాయని వారు నిర్ధారించారు. దూడకు వెటర్నరీ డాక్టర్తో శవపంచానామా చేయించారు. వారంరోజుల క్రితం నందిగామ, మహంతం శివారులో చిరుత సంచరిస్తునట్లు అటవీ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. చిరుతను పట్టుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరారు.ఈ సందర్భంగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు మాట్లాడుతూ... రాత్రిపూట అటవీ ప్రాంతం వైపు ఒంటరిగా ఎవ్వరూ వెళ్లొద్దని ప్రజలకు సూచించారు.చిరుతను పట్టు కోవడానికి బోను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో బిట్ ఆఫీసర్ సుధీర్ కుమార్, రైతులు,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# నకిలీ హాజరు నమోదు..

- 9 మంది గ్రామ కార్యదర్శులను సస్పెండ్
- మరో ఆరుగురిపై క్రమశిక్షణ చర్యలు
- విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదు
- యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావ్ వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి



గ్రామాభివృద్ధికి పునాది లాంటివారు గ్రామ పంచాయతీల కార్యదర్శులు, వారి విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా లోని వివిధ గ్రామ పంచాయతీల పనితీరును సమీక్షించడమే గాక ప్రభుత్వ నిబంధన మేరకు సరిగా గ్రామపంచాయతీల విధులకు హాజరవుతున్నారా లేదా అన్న అనుమానంతో నిశిత ంగా పర్యవేక్షించారు. ప్రతి గ్రామ పంచాయతీ కార్యదర్శులు హాజరై గౌతమ్ రూపొందించిన టిఎస్ఆర్ యాప్ లో సెల్ఫీ దిగి హాజరున నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే గ్రామ కార్యదర్శులు వారి మొబైల్లో డౌన్లోడ్ చేసుకున్న టిఆర్ఎస్ యాప్లో గ్రామపంచాయతీ లో విధులు నిర్ణయిస్తున్నట్లు సెల్ఫీ దిగి సంతకాలు చేయాల్సి ఉంటుంది. కానీ వారికి వారే వారి మొబైల్ లో ఉన్న యాప్ లో సెల్ఫీ దిగి నకిలీ హాజరు నమోదు చేస్తున్నట్లు ఆరుపడ్ రావడంతో ఆకస్మిక తనిఖీలు చేసి తొమ్మిది మంది గ్రామ పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేయడం గాక మరో ఆరుగురికి శుగాస్ నోటిఫికేషన్ జిల్లా పంచాయతీ అధికారి సునంద శనివారం తెలిపారు. సింగారం గ్రామపంచాయతీ కార్యదర్శి పి ఆనంద్, రామన్నపేట మండలం తుర్కపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ మహమ్మద్ అబ్దుల్ ఖదీర్, పల్లివాడ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎన్ వెంకటేష్, చౌటుప్పల్ మండలం దినగరం గ్రామపంచాయతీ కార్య దర్శి పి సతీష్, చౌటుప్పల్ మండల్ ధర్మాజీ గూడెం, ఎల్లం బావి కార్యదర్శి డి రామకృష్ణ, మోత్కూర్ మండలం దాచారం గ్రామపంచాయతీ కార్యదర్శి బి యాదగిరి గుండాల మండలం పోస్టర్ కొండూరు కార్యదర్శి మహమ్మద్ ఇస్మాయిల్, గుండాల మండలం అంబాల గ్రామ పంచాయతీ కార్యదర్శి టీ సైదులు, నారాయణపురం మండలం పల్లెగుట్ట తండ గ్రామపంచాయతీ కార్యదర్శి గంగా రాములు, సస్పెండ్ కాగా, పద్మావతి రావు, అంజిరెడ్డి, కే జనార్దన్ రెడ్డి, సలీం, నరసింహారావు లకు షో కాజ నోటీసులను జిల్లా కలెక్టర్ జారీ చేసి నట్లు శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

## పీఎం కిసాన్ నిధులు విడుదల..

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రసంగాన్ని వీక్షించిన రైతులు

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్



భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ శనివారం పీఎం కిసాన్ 20 వ విడత నిధులను ఉత్తరప్రదేశ్ లోని వారణాసి జరిగిన బహిరంగ సభ నుండి సుమారు 20.500 వేల కోట్ల నిధుల ను 9.7 కోట్ల రైతులకు 2000 చొప్పున నేరుగా రైతు ఖాతాలో జమ చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో రైతు వేదికలో వర్చువల్ ప్రోగ్రాం ద్వారా విక్షించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో అగ్రికల్చర్ ఏఈఓ, వినోద్, బిజెపి మండల అధ్యక్షులు సూపర్ రమేష్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు జపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, నర్సారెడ్డి, వసంత్ రెడ్డి, బల్ల లింగం, సాయి రెడ్డి, భాస్కర్, ఎల్లయ్య రాజు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతనరేషన్ కార్డ్ పంపిణీ

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్






భిక్కనూరు మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నూతన రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఆయ న మాట్లాడుతూ రేషన్ కార్డు యొక్క ప్రాముఖ్యతను గురించి తెలుపుతూ ప్రభుత్వ ,ప్రైవేటుఆసుపత్రికి వెళితే రేషన్ కార్డు ద్వారా ఆరోగ్యశ్రీ, వర్తిస్తుందని, పిల్లల ఫీజులో రాయితీ కోసం రేషన్ కార్డు అడుగుతున్నారని, కాబట్టి కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉ ద్దేశం ప్రతి ఇంటికి రేషన్ కార్డు అందివ్వడం అందులో భాగంగా ఈరోజు బిక్కనూరు మండలంలో నూతనరేషన్ కార్డు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని విజయం దిశగా నడపాలని కాంగ్రెస్ కార్యకర్తలకి దిశా నిర్దేశం చేశారు.అలాగే రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం తరపున రేషన్ డీలర్లు వినతి పత్రాన్ని సమర్పించారు.అందులో తమకు 5000 గౌరవ వేతనాన్ని చెల్లించాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోసునీత, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, కామారెడ్డి గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి , ఎడ్ల రాజిరెడ్డి ,ఇంద్రకరణ్ రెడ్డి, గాల్ రెడ్డి, మండల యూత్ అధ్య క్షుడు శ్రీరామ్ వెంకటేష్, రేఖ సుదర్శన్, లింబాద్రి,లింగారెడ్డి, నూతన రేషన్ కార్డులబ్ధిదారులు, కార్యకర్తలు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.

## కంచు మహల్ అడవిలో చిరుత సంచారం

భయాందోళనలో గ్రామస్తులు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి





గాంధారి మండలంలోని సీతాయిపల్లి, కంచుమల్ అడవి రహదారిపై చిరుత కనిపించిందని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ఈ రహదారి వెంట నిత్యం ప్రజలు తిరుగుతూ ఉంటారని తెలిపారు. కంచుమహల్, కొండాపూర్ వెళ్లే గ్రామ ప్రజలు ఈ ఘటనతో భయాందోళనకు గురవుతున్నారు.స్థానికుల కథనం ప్రకారం, ఈ రహదారిలో ప్రయాణించేవారు తరచుగా చిరుతను చూస్తున్నారని, దీంతో వారు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఆ శివారులో ఉన్న భూములకు వెళ్లడానికి భయపడుతున్నారు. అటవీ అధికారులు దీనిపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## యూనిఫాంలతో ఆనందంగా విద్యార్థులు

పెద్ద మల్లారెడ్డిలో స్కూల్ డ్రెస్ వితరణ



టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్

బిక్కనూర్ మండలంలోని ఎంపీపీఎస్ పెద్ద మల్లారెడ్డి పాఠశాలలోని విద్యార్థులకు బాంబే క్లాత్ హౌస్ వారి ఆధ్వర్యంలో స్కూల్ యూనిఫాంలు పంపిణీ చేశారు. బాంబే క్లాత్ హౌస్ ఓనర్ గౌరవ్‌లాల్ గారు ఇచ్చిన దుస్తులు అందుకున్న పిల్లలు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి మాట్లాడుతూ ఇలాంటి దాతృత్వ కార్యక్రమాలు విద్యార్థుల మధ్య మంచి భావోద్వేగాలను పెంపొందిస్తాయి. పేద విద్యార్థులకు దుస్తులు అందించడం ఎంతో గొప్ప కార్యం అని తెలిపారు. ఉపాధ్యాయులు సిద్ధ రాములు, స్వామి, కుమార్, శ్రీలతలు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది బాంబే క్లాత్ హౌస్ అధినేత గౌరవ్‌లాల్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. “ఇతరులకూ స్ఫూర్తిగా ఉండేలా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని ఆశిస్తున్నాం” అని వారు తెలిపారు.

## ఐఐటి విద్యార్థిని సిందూజకు క్రెసన్ క్రాస్ ఐటి ఆర్థిక సహాయం




వరంగల్,ఆగస్టు 02,టైమ్స్ ఆఫ్ వార్త: వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన ఐఐటి విద్యార్థిని గోలి సిందూజకు సేవ వెల్ఫేర్ సొసైటీ వరంగల్ వారి ఆధ్వర్యంలో రూ.35 వేల ఆర్థిక సహాయా న్ని అడ్వకేట్ కాలనీ లోని క్రెసన్ ట్రాస్ ఐటి సొల్యూషన్స్ కార్యాలయంలో నిర్వహించబడిన చేయూత కార్యక్రమంలో నిర్వాహకులు శనివారం విద్యార్థిని తల్లిదండ్రులు గోలి కవిత బాబులకు సంస్థ వ్యవస్థాపకుడు జూపాక రత్న ప్రణయ్ చేతుల మీదుగా చెక్కును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నల్లబెల్లి గ్రామానికి చెందిన పేద విద్యార్థిని గోలి సిందూజ జెఈఈ అడ్వా న్స్‌లో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్, ఆల్ ఇండియా ఎస్సీ కేటగిరీలో 336 ర్యాంకు సాధించి ఐఐటి హైదరాబాద్ లో సీటు సంపాదించుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు. భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయికి ఎదిగి తల్లి తండ్రులకు, గ్రామానికి, జిల్లాకు మంచి పేరును తీసుకు రావాలని అందుకు మా సంస్థ తరపున విద్యార్థిని చదువుకు అవసరమైన స్టడీమెటీరియల్ కొరకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింధుజ తల్లిదండ్రులు కవిత, బాబు, సంస్థ కోశాధికారి దూలం సందీప్, కమిటీ సభ్యులు అబ్దుల్ నయీమ్, క్రెసన్ ట్రాస్ ఐటి సొల్యూషన్స్ నిర్వహకులు శివప్రసాద్, రాజు, రాము, రాకేష్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## బోళ్ళ బిక్షపతి కుటుంబ సభ్యులను పరామర్శించిన గల్లా సత్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని,ముష్టికుంట గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు బోళ్ల బిక్షపతి తండ్రి బోళ్ల చిన్న లక్ష్మయ్య గురువారం అనారోగ్యం తో మృతి చెందగ, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జ్ గల్లా సత్యనారాయణ కుటుంబ సభ్యులతో కలిసి వారి స్వగృహంలో బోళ్ల బిక్షపతి పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బోళ్ల లక్ష్మయ్య మరణం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, వారి కుటుంబంతో తనకు 20 సంవత్సరాల అనుబంధం ఉన్నదని, బోళ్ల చిన్న లక్ష్మయ్య ఎప్పుడు చూసినా చాలా ఆరోగ్యంగా ఉత్సాహంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనే వారిని,అటువంటి మంచి మనిషి ఆకస్మికంగా మరణించడం అత్యంత దిగ్భ్రాంతికి గురిచేసిందని, ఇటువంటి కష్ట సమయంలో వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు.వారి వెంట బీజేపీ నాయకులు బందం నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

భార్య మృతి, భర్త పరిస్థితి విషమం

పరిగి: బీజాపూర్, హైదరాబాద్ నేషనల్ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్‌ను డిసిఎం డీ కొట్టడంతో భార్య మృతి చెందగా, భర్త పరిస్థితి విషమంగా ఉంది. ఇందుకు సంబంధించి స్థానికులు, పోలీస్‌లు తెలిపిన వివరాలీలా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ పరిధిలోని సూల్తాన్‌పూర్ స్టేజీ సమీపం నేషనల్ 163 జాతీయ రహదారిపై పరిగి నుంచి కోడంగల్ వైపు వెళ్తున్న బైక్‌ను శనివారం సాయంత్రం సమయంలో డిసిఎం డీ కొట్టింది. ఈ రోడ్డు ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న భార్యభర్తలలో మహిళ అక్కడిక్కడే మృతి చెందింది. భర్త తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన మహిళ ఆధార్‌కార్డు ఆధారంగా బొంరాస్‌పేట్ మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొడిగంటి లక్ష్మి(33)గా గుర్తించారు. బైక్ నడిపిస్తున్న మృతురాలి భర్త వెంకటయ్య గా గుర్తించారు. ఇతని పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. బైక్‌ను డీ కొట్టిన డీసీఎం డ్రైవర్ పరారీలో ఉన్నాడు. డిసిఎంను పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మృతురాలి బాడిని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించారు. ప్రమాద స్థలానికి సిఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ మెహన్‌కృష్ణ తమ సిబ్బందితో వెళ్లి వివరాలను తెలుసుకున్నారు. ఈ మేరకు కేస్ నమోద్ చేసుకుని పరిగి పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఐనవోలు మల్లన్న స్వామి వారి హుండీ లెక్కింపు

ఐనవోలు,ఆగస్టు02,టైమ్స్ ఆఫ్ వార్త:




ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారి హుండీ లెక్కింపును శనివారం నిర్వహించిగా, స్వామి వారి హుండీ ఆదాయం తేది.06.05.2025 నుండి 02.08.2025 వరకు 88 రోజులకు రూ.6,53,015 రూపాయల ఆదాయం, వివిధ అర్జీత సేవ టిక్కెట్ల ద్వారా రూ.34,20,073 రూపాయల ఆదాయం, మొత్తం కలిపి రూ.40,73,088 లక్షల రూపాయల ఆదాయం రాగా, హుండీలో వచ్చిన మిశ్రమ వెండి, బంగారం సీల్ చేసి తిరిగి హుండీలో భద్రపరచడం జరిగిందనీ, ఈ హుండీ లెక్కింపు దేవాదాయ, ధర్మాదాయ శాఖ వరంగల్ డివిజన్ పరిశీలకులు డి.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించామని దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్స్ శ్రీనివాస్, జి.పరమేశ్వరి, అర్చక సిబ్బంది, ఒగ్గు పూజారులు, శ్రీ లక్ష్మీవెంకటేశ్వర సేవాసమితి, మహబూబాబాద్ సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
03-08-2025


# ఓటు పారదర్శకత పేరిట పౌర గోప్యతపై యుద్ధం?



(మొదటి పేజీ తరువాయి)..

నోటీసులు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ పేద రాజకీయ పార్టీలు ఇంతవరకు ఎస్ ఐ ఆర్ పై అవగాహన వేదన సమాచారం అందుతుంది. భవిష్యత్తులో కేవలం ఓటర్ల శుద్ధి కోసం కాకుండా ఎవరి ఓటు ఎవరి కుటుంబంలోకి వచ్చిందన్న దాన్ని ట్రాక్ చేయడం ద్వారా భవిష్యత్తులో ప్రభావం చూపే పరిణా మంగా మారుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతు న్నారు. రాజకీయ విశ్లేషకుడు ఎం.ఎన్.రెడ్డి అభిప్రాయపడు తున్నట్లుగా ఓటర్ క్లీనప్ మంచి ఉద్దేశం అయినా దాన్ని వంశ పారంపర్యంగా లింక్ చేయడం వల్ల ఇతర రాజకీయం సామాజిక, వివక్షలకు దారి తీయవచ్చునని అభిప్రాయపడుతు న్నారు. అదేవిధంగా ప్రముఖ పౌర హక్కుల న్యాయవాది సబియా బేగం అభిప్రాయపడుతున్నట్లు, ఇది పౌరుల వ్యక్తిగత వివరాల మీద పరిపాలన అనధికారిక అధికారం ఇలాగే భవిష్యత్తులో మారే ప్రమాదం ఉందని వివరిస్తున్నారు. అంతే గాక ఎన్నికల శాస్త్రవేత్త డాక్టర్ ప్యారేలాల్ గార్డ్ 2015 లో ఈసి, న్ ఈఆర్‌పిసి జాతీయ ఎన్నికల జాబితా శుద్ధి ప్రామాణి కరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డేటా శుద్ధి కారణ నేపంతో ఈ ప్రక్రియను దేశ భద్రతకు, ప్రజాస్వామ్య ప్రక్రియ కు ప్రమాదకరంగా ఉ ఒడకూడదని ఆయన భావిస్తున్నారు. అంతేగాక ఆర్టికల్ 326 ప్రకారం ఓట్ అర్హతను నిర్ణయించేది అధికారం కేవలం పార్లమెంటుకే ఉంటుందని, ఎలక్షన్ కమిష న్కు ఉండదని ఎవరు ఓటు వేయాలి ఎవరు ఓటు వేయకూ డదు అనేది ఎలక్షన్ కమిషన్ ముందే ఎలా నిర్ణయిస్తుందని ఆయన అభిప్రా యపడ్డారు. రాజ్యాంగంలోని 324 అధికరణ ప్రకారం పార్లమెంట్ రాష్ట్రాల శాసనసభల ఎన్నికల నిర్వహణకు ఓట్ల జాబితాల తయారీ పర్యవేక్షణ దిశ నిర్దేశం మరియు నియంత్రణ ఎన్నికల కమిషన్కు ఉంటుంది. అంతే గాక దేశంలోని ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాల్సి ఉ ంటుంది. ఆర్టికల్ 326 ప్రకారం 18 సంవత్సరాలు దాటిన ఉ న్న ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉంటుంది.ప్రజా ప్రాతినిధ్యం చట్టం 1950 ప్రకారం ఎలక్షన్ కమిషన్ ఓటర్ల జాబితా సెక్షన్ 16, 19 ప్రకారం 18 సంవత్సరాల కంటే తక్కువ ఉన్నవారు వోటర్లు గా నమోదు చేసుకుంటే అటువం టివారు ఓటు వేయడానికి అనర్హులు.ఆర్ పి చట్టం సెక్షన్ 20 ప్రకార ము సాధారణ పౌరులు మాత్రమే. అయితే జరగబోవు బీహార్ శాసనసభ సార్వత్రిక ఎన్నికల ముందు ఎలక్షన్ కమిషన్ ఓట్ల జాబితాలు ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణ (ఎస్ఐఆర్) ను ప్రారంభించింది. సామూహికంగా మైనార్టీలు ఎస్సి, ఎస్టి వెనుకబడిన వర్గాలు భారీ స్థాయిలో వారి ఓట్లను కోల్పోయారు. ఈ నేపథ్యంలో దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును కూడా బీహార్ ఈసి పాటించడం లేదన్న ఆరోపణలు దేశవ్యాప్తంగా కుదిపేస్తు న్నాయి. ప్రతిపక్షాలన్నీ పార్లమెంటు ముందు ఆందోళనలు చేస్తున్నప్పటికీ బీహార్‌లో ఈసి తన పని చేసుకుంటూ పోతుం ది. తెలంగాణలో రాష్ట్ర జనాభా కన్నా రాజస్థాన్, కర్ణాటక, గుజరాత్, ఉత్తరప్రదేశ్, బీహార్, బెంగాల్, ఒరిస్సా, ఇతర ఇతర రాష్ట్రాల నుండి ఇంటర్ స్టేట్ మైగ్రేంట్ వర్క్ మెన్ యాక్ట్ 1979 ముల్లంగించి తెలంగాణలోని ప్రతి జిల్లా ప్రతి పట్టణం, ప్రతి గ్రామాలలో స్థిరపడ్డారు. వారు చట్టాలను ఉల్లం ఘించి అక్రమ మార్గాల ద్వారా ఆధార్, రేషన్ కార్డును కూడా పొందారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే స్పెషల్ ఇంటె న్సీ రివిజన్ (ఎస్ఐఆర్) లో ఎలా వారి పౌరసత్వాన్ని ధ్రువీకరిస్తా రన్న ప్రశ్న ప్రజల్లో చర్చకు దారి తీస్తుంది.ఆధార్ యాక్ట్ 2016 సెకండ్ 34 35 కింద చట్టవిరుద్ధంగా ఆధార్ కార్డు పొందినట్లు రోజు అయితే ఐపిసి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ 2000, ఫారినర్స్ యాక్ట్ 1946 అనుసరించి చట్ట విరుద్ధ వలసదారులపై చర్యలు చేపడతారా వేచి చూడాల్సిందేనని పరిశీలకు భావిస్తున్నారు. అంతేగాక ఎస్ఐఆర్ విధానం అమలు వెనుక అసలు ప్రయోజనాలు ఏంటో రాజకీయ నాయకులు ప్రజలకు వివరించాల్సింది. ఓటర్ల కుటుంబ చరిత్రను బయటపెట్టాలన్న ఉద్దేశం రాజకీయంగా ఓటు బ్యాంకులను మ్యాపింగ్ ద్వారా చేసే కుట్ర కావచ్చా లేక తెలంగాణ రాష్ట్రంలో బలంగా ఉన్న కాంగ్రెస్ క్యాడర్ ను మీ విచ్ఛిన్నం చేసే కుట్రలో భాగమ. లేక కరణ్ థాపర్ ఇంటర్వ్యూలో పేర్కొన్న ప్రకారం నోట్ల రద్దుతో ఎస్ఐఆర్ ఓటు బంది అవుతుందా అని వర్ణించారు. బీహార్లో దేశవ్యాప్తంగా రచ్చ రచ్చ చేసినట్లు తెలంగాణలో ఎస్ఐఆర్ ఏం చేయను న్నదని రాజకీయ పరిశీలకు అభిప్రాయపడుతున్నారు. తెలం గాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్ఐ ఆర్‌ను దురుద్దేశ పూరితంగా ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరుగుతుందా, అన్న అనుమా నాలు ప్రజల్లో కలుగుతున్నాయి. బిజెపి మాత్రం ఎన్నికల కమిషన్ సితేంద్ర గా పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీ అసలు డేటా సేకరణను అడ్డుకుంటుందా అని, బిఆర్ఎస్ మాత్రం ఇది ఓటర్లను భయపెట్టే రాజకీయ చర్యగా అభిమానిస్తుంది. ఇది ఏమైనా ప్రస్తుతం ఎలక్షన్ కమిషన్ వ్యవస్థ పై సమకూర్ చర్చ జరగాలని ఓటరే నిబంధనలకు లోబడి ఉంటే వ్యవస్థ కూడా అదే స్థాయిలో నైతికత పాటిస్తుందని ఓటు ఓ హక్కు మాత్రమే కాదు అది ఓటర్ యొక్క వ్యక్తిత్వం, ఆ ఓటర్ హక్కును ఎవరు ట్రేస్ చేయలేరని సెఫాలోజిస్టులో అభిప్రాయ పడుతున్నారు. అయితే ఎస్ఐఆర్ చర్యలు ఓటర్లకు అవగాహ న కల్పించే దిశగా సాగితే మంచి ఫలితాలు ఉండవచ్చు కానీ ఒకటే సాధ్యం స్తంభం అనే దృష్టితో వారి వ్యక్తిగత గోప్యతను దెబ్బతీయకుండా ఎన్నికల కమిషన్ ముందడుగు వేయాలని ప్రజల కోరుకుంటున్నారు.

# హస్తిన యాత్రలో అర్ధశతకం



**హైదరాబాద్:** ఢిల్లీ యా త్ర ల్లో రేవంత్ రెడ్డి హాఫ్ సెంచరీ పూర్తి చే శారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. అధికారంలో వచ్చిన 20 నెలల్లో 50 సార్లు ఢిల్లీకి పోయిన రే వంత్ రెడ్డితో రాష్ట్రానికి పైసా ప్రయోజనం కలగలేదని చెప్పారు. ఢిల్లీ బాసుల కాళ్ల ద గ్గర తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పె ట్టారని ఒక ప్రకటనలో మండిపడ్డారు. ఫై ల్స్‌తో కాకుండా ఫ్లైట్ బుకింగ్స్‌తో రా ష్ట్రా న్ని పాలిస్తున్న రేవంత్ రెడ్డి టూరిస్ట్ సిఎం గా దేశ చరిత్రలో మిగిలిపోతారని చె ప్పా రు. ఫ్లైట్ టికెట్‌లు బుక్ చేసుకోవడం, ఢిల్లీ కి అప్ అండ్ డౌన్ చేయడం, వచ్చేటప్పుడు ఖాళీ చేతులతో ఊపుకుంటూ రావ డం అనే మూడు పనులను సిఎం అయినప్పటి నుంచి రేవంత్ రెడ్డి పట్టుదల తో చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పాలించే ముఖ్యమంత్రి కావాలి కానీ, ఢిల్లీకి విహార యాత్ర లు చేసే టూరిస్ట్ సిఎం అవసరం లే దరి అ న్నారు. ముగ్గురు యజమానుల ముద్దుల బానిస అయిన రేవంత్ రెడ్డి తన మొదటి బాస్ రాహుల్ గాంధీకి నోట్ల కట్టల మూటలు మోస్తూ పదవిని కాపాడుకుంటున్నారని ఆరోపించారు. రెండో యజమాని మోడీ కి సన్నిహితులైన వ్యాపారవేత్తలకు తెలంగాణ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి కేసుల నుంచి తప్పించుకుంటున్నారని, ఇక మన అన్నదాతల కడుపు కొట్టి తెలంగాణ జల సంపదను తన మూడో యజమాని చంద్రబాబుకు దోచి పెడుతున్నారన్నారని పేర్కొన్నారు. తెలంగాణ సోయి లేని రేవంత్ రెడ్డి బానిస మనస్తత్వంతో త్యాగాల పునాదులపై పురుడు పోసుకున్న తెలంగాణ నిలువు దోపిడికి గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

### ఢిల్లీ వెళ్లి ఏం సాధించారో శ్వేతపత్రం విడుదల చేయాలి

ఢిల్లీ యాత్రలతో రాష్ట్రానికి సాధించింది ఏమిటో దమ్ముంటే రేవంత్ రెడ్డి శ్వేత పత్రం విడుదల చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. 50 సార్లు ఢిల్లీ బాసుల గుమ్మం తొక్కిన రేవంత్ రెడ్డి, ఒక్క కొత్త ప్రాజెక్టుకు అనుమతులు కానీ, అదనంగా కేంద్రం నుంచి నిధులు తేవడం లేదంటే రాష్ట్రం కోసం ఓ ప్యాకేజీ అయినా సాధించారా..? అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నిర్మించే బనకచర్లతో మన వ్యవసాయ రంగం పెను సంక్షోభంలోకి కూరుకుపోతుందని యావత్ తెలంగాణ తల్లడిల్లుతుంటే రేవంత్ రెడ్డి మాత్రం గురువు చంద్రబాబుకు వ్యతిరేకంగా పల్లెత్తు మాట కూడా మాట్లాడడం లేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేయకపోవడంతో సాగునీళ్లు రాక రైతన్నలు ఇబ్బందులు పడుతుంటే సిఎంకు సోయి లేదని మండిపడ్డారు. పండించిన పంటలకు మార్కెట్‌లో మద్దతు ధర లేక, పొలాల్లో చల్లడానికి యూరియా దొరక్క అన్నదాతలు అరిగోస పడుతుంటే రేవంత్ మాత్రం ఫోటో షూట్లు, వీడియోలు, విందు రాజకీయాలతో జల్సాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంక తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాల ఊసు లేదని, జాబ్ క్యాలెండర్ల జాడ లేదని పేర్కొన్నారు. రుణమాఫీ కాలేదు. రైతు భరోసా రాలేదు.. తులం బంగారం ఊసు లేదు.. రూ.4 వేల ఫించన్ జాడ లేదు.. గురుకులాల గోడు పట్టదు% గురుకుల విద్యార్థుల ఆకలి కేకలు ఆగడం లేదని అన్నారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం 3 రోజుల్లో 3 ఫ్లైట్‌లు ఎక్కుతున్నారు దిగుతున్నారని విమర్శించారు. 50 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టిన రేవంత్ రెడ్డి, తెలంగాణకు తెచ్చింది ఏమీ లేదని, శుష్కప్రియాలు..శూన్య హస్తాలే అని కెటిఆర్ పేర్కొన్నారు.

# బనకచర్లకు తెలంగాణ వ్యతిరేకం

(మొదటి పేజీ తరువాయి)..

బనకచర్లను అడ్డుకునేందుకు ఎలాంటి పోరాటానికైనా తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వ్యాఖ్యానించారు. కేంద్రంలోని బీజేపీ సర్కారుతో పొత్తు ఉందని లోకేశ్ ఇష్టం వచ్చినట్టు మాటా ్లడుతున్నారని అన్నారు. ఇది ప్రజాస్వామ దేశమనీ, పొత్తు ఉందని అడ్డగోలుగా మాట్లాడరాదని హితవు పలికారు. పోలవరం-బనకచర్ల న్యాయసమ్మతం కాదనీ, అక్రమ ప్రాజెక్టు అని అభిప్రాయపడ్డారు. 650 పేజీలతో కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఇచ్చిందని తెలిపారు. ఆదివారం అధ్యయన కమిటీతో భేటీ అవుతానని చెప్పారు. ఈనెల 4న క్యాబినెట్‌లో చర్చించాల్సిన విషయాల పై చర్చిస్తామని చెప్పారు. తమకు అన్ని అంశాలపై స్పష్టత ఉందనీ, ఆమేరకే ముందుకుపోతామని వివరించారు.

# రేపటి క్యాబినెట్ ఎజెండా కాళేశ్వరమే

### మంత్రివర్గం ముందుకు పీసీ ఘోష్ కమిటీ నివేదిక సారాంశం

### బీసీ బిల్లుపై 5న ఢిల్లీకి సీఎం, మంత్రులు

### మూడురోజులపాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలూ అక్కడే

### ఇండియా బ్లాక్ నేతలతో భేటీ

### రాష్ట్రపతికి వినతిపత్రం సమర్పించనున్న సీఎం

హైదరాబాద్ : 'కాళేశ్వర'మే ఏకైక ఎజెండాగా సోమవారం రాష్ట్ర మంత్రివర్గం భేటీ కానుంది. ఆ ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించిన విషయం విదితమే. 700 పేజీలతో ఉన్న ఈ రిపోర్టులోని ముఖ్యాంశాలతో సారాంశాన్ని రూపొందించాలంటూ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇందుకోసం త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఆ సారాంశాన్ని సోమవారం క్యాబినెట్ ముందు ఉంచనున్నారు. దానిపై చర్చించి, ఒక నిర్ణయానికి వచ్చేందుకు వీలుగా మంత్రివర్గాన్ని అత్యవసరంగా సమావేశపరుస్తున్నారు. దీంతోపాటు స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ల అమలుపై కూడా చర్చించనున్నప్పటికీ కాళేశ్వరంపైన్నే ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఇక బీసీ బిల్లుపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వీలుగా మంగళవారం ముఖ్యమంత్రి, మంత్రులు ఢిల్లీకి బయల్దేరి వెళ్లనున్నారు. వారితోపాటు అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ చైర్మెన్లు హస్తినకు పయనం కానున్నారు. వరసగా మూడు రోజులపాటు (ఈనెల 7 వరకు) వారు అక్కడ మకాం వేయనున్నారు. తద్వారా కాంగ్రెస్ తరపున ఢిల్లీలో బలప్రదర్శన చేయాలని సీఎం యోచిస్తున్నారు. ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సూచన మేరకు రేవంత్ తమ పర్యటనలో భాగంగా ఈనెల 5న ఇండియా బ్లాక్‌లోని అన్ని పార్టీలను కలిసి బీసీ రిజర్వేషన్ల అంశాన్ని, తెలంగాణలో తమ ప్రభుత్వం కులగణన చేపట్టిన తీరు తెన్నులను వివరిస్తారు. 6న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహిస్తారు. 7న ఆయన రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును కలిసి వినతిపత్రం సమర్పిస్తారని అధికార పార్టీ వర్గాలు తెలిపాయి. అయితే రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ ఖరారు కావాల్సి ఉందని ఆయా వర్గాలు పేర్కొన్నాయి. మూడు రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజైన మంగళవారమే రాష్ట్రపతిని కలవాలని సీఎం భావించినప్పటికీ ఆమెను కలిసిన తర్వాత ధర్నా చేస్తే బాగోదనే ఉద్దేశంతో ఆ కార్యక్రమాన్ని 7కు వాయిదా వేసుకున్నారు. ఢిల్లీలో ఈ రకంగా హడావుడి చేయటం ద్వారా బీసీ రిజర్వేషన్లపై కేంద్రాన్ని ఇరకాటంలో పెట్టాలని సీఎం భావిస్తున్నారు. తద్వారా ఈ విషయంలో తమ ప్రభుత్వాన్ని ఛాంపియన్ చేయాలన్నది ఆయన వ్యూహంగా కనబడుతున్నది. వాస్తవానికి ప్రతీ పదిహేను రోజులకోసారి క్యాబినెట్‌ను సమావేశపరుస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఆ క్రమంలో గత నెల 28న మంత్రివర్గం సమావేశమైంది. అయితే పదిహేను రోజులు కాకముందే సోమవారం క్యాబినెట్ అత్యవసరంగా భేటీ కానుండటం గమనార్హం.

# ఒలింపిక్స్‌లో పతకాలే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)..

నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డుకు వ్యాపారవేత్త సంజీరు గోయెంకా చైర్‌పర్సన్‌గా, సినీ నటుడు రామ్‌చరణ్ సతీమణి ఉపాసన కొణిదెల వైస్ చైర్‌పర్సన్‌గా వ్యవహరించనున్నారు.




### క్రీడా పోటీలకు హైదరాబాద్ వేదిక

తెలంగాణ స్పోర్ట్స్ సమ్మేళనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ' హైదరాబాద్ అంతర్జాతీయ క్రీడా పోటీలకు వేదికగా నిలిచిన ఘన చరిత్ర కలిగి ఉంది. నేషనల్ గేమ్స్, ప్రపంచ మిలటరీ గేమ్స్ సహా ఆఫ్రో ఆసియా క్రీడలకు నగరం వేదికైంది. క్రీడా స్టేడియం కారణంగానే గచ్చిబౌలి వేగంగా అభివృద్ధి చెందింది. గత పదేండ్లలో పాలకులు క్రీడలను పట్టించుకోలేదు. ఫలితంగా యువత, విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిసలుగా మారారు. డ్రగ్స్, గంజాయి ఊబిలో చిక్కుకుంటున్న యువతను సరైన దారిలో పెడుతున్నాం. యువతను మైదానాలకు రప్పించి.. క్రీడలను ఎంచుకుని కెరీర్‌లో ఎదిగేలా చేయాలని ప్రణాళికలు రచిస్తున్నాం. 2026 ఖేలో ఇండియా గేమ్స్ లేదా జాతీయ క్రీడలను హైదరాబాద్‌లో నిర్వహించాలని కేంద్ర క్రీడాశాఖ మంత్రిని కోరాం. 2036 ఒలింపిక్స్‌కు భారత్‌కు ఆతిథ్యం అందిస్తే.. రెండు క్రీడాంశాల పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించాలని కోరామని' అన్నారు.

### క్రీడల్లో మనది ఘనమైన చరిత్ర

క్రీడల్లో హైదరాబాద్, తెలంగాణకు ఘనమైన చరిత్ర ఉంది. 1956 ఒలింపిక్స్ భారత ఫుట్‌బాల్ జట్టులో ఏకంగా 9 మంది క్రీడాకారులు హైదరాబాద్‌కు చెందిన వారే. మహ్మద్ అజహరుద్దీన్, వీవీఎస్ లక్ష్మణ్, నిఖత్ జరీన్, మహ్మద్ సిరాజ్, నందిని అగసార, దీప్తి జీవాంజి సహా ఎంతో మంది క్రీడాకారులు హైదరాబాద్ నుంచి అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటారు. నిఖత్ జరీన్, సిరాజ్‌ను ప్రభుత్వం గ్రూప్-1 ఉ ద్యోగిగా నియమించగా.. పారాలింపిక్స్ మెడలిస్ట్ దీప్తిని గ్రూప్-2 ఉద్యోగిగా నియమించాం. మేటీ క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలు, ఇంటి స్థలం, ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నాం. గడిచిన పదేండ్లలో క్రీడలకు ఆదరణ లేక స్టేడియాలు ఫంక్షన్‌హాల్స్‌గా తయారైన పరిస్థితి నుంచి ఇప్పుడు క్రీడా పోటీలతో కళకళలాడుతున్న దృశ్యాలను చూస్తున్నామని సీఎం అన్నారు.

### క్రీడల్లోనూ బలమైన దేశంగా..

భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థగా వృద్ధి చెందుతోంది. ఇదే సమయంలో బలమైన స్పోర్ట్స్ నేషన్‌గానూ ఎదగాలి. అందుకే 2047 తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌లో క్రీడాభివృద్ధికి ప్రత్యేక చాప్టర్ కేటాయించాం. ఆ లక్ష్య సాధన దిశగా క్రీడల్లో మంచి ఫలితాలు సాధిస్తున్న వారిని ఈ వేదికపైకి ఆహ్వానించాం. తెలంగాణ స్పోర్ట్స్ పాలసీలో రాజకీయ జోక్యం తగ్గించేందుకు ప్రయివేటు-పబ్లిక్ భాగస్వామ్యంతో ముందుకెళ్తున్నాం. క్రీడాభివృద్ధికి పాటుపడుతున్న క్రీడాకారులు, కార్పొరేట్ కంపెనీలు సహా ఈ రంగంలో విశేష అనుభవం ఉన్న వారితో తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డును ఏర్పాటు చేశామని రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్ వేదికగా క్రీడామంత్రిత్వ శాఖ పలు ఎంఓయూ ఒప్పందాలు కుదుర్చుకుంది. రాష్ట్రంలో క్రీడాభివృద్ధి, క్రీడాకారులకు ప్రపంచ స్థాయి నైపుణ్యాల శిక్షణలో దోహదం చేయగల క్రీడా సంస్థలు, అకాడమీలతో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఒప్పందాలు చేసుకున్నారు. భారత మాజీ కెప్టెన్, మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లేకు చెందిన టెన్‌విక్, ఒలింపిక్ మెడలిస్ట్- షూటర్ గగన్ నారంగ్‌కు చెందిన గన్ ఫర్ గ్లోరీ, ఒలింపిక్ గోల్డ్ మెడల్ విజేత- దిగ్గజ షూటర్ అభినవ్ బింద్రాకు చెందిన ఓవెప్ సహా ఫిఫా టాలెంట్ అకాడమీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. మహిళా అథ్లెట్లను సానపట్టేందుకు ఆస్పైర్ ఫర్ హర్%ొ% బాస్కెట్‌బాల్‌లో ప్రతిభాన్వేషణ సహా విదేశీ కోచ్‌లతో శిక్షణ నిమిత్తం స్పోర్ట్స్‌ప్రీ సంస్థలతో సైతం ఎంఓయూలు కుదిరాయి. తెలంగాణలో క్రీడాకారులను ప్రపంచ శ్రేణి అథ్లెట్లుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారత మేటీ అథ్లెట్లు, ఒలింపియన్లతో మెంటార్‌షిప్ కార్యక్రమాలు నిర్వహించనుంది. ఇందుకోసం గగన్ నారంగ్, అభినవ్ బింద్రా, పుల్లెల గోపీచంద్‌తో ఒప్పందం చేసుకుంది. తెలంగాణ వ్యాప్తంగా షూటర్ల నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు ప్రతి మూడు నెలలకు ఓసారి గగన్ నారంగ్ టెక్నికల్ సెషన్స్ నిర్వహించనున్నాడు. ఎలైట్ అథ్లెట్ శిక్షణ, ఇంజూరీ మేనేజ్‌మెంట్ సహా ఫర్‌ఫర్మామెన్స్ మానిటరింగ్ కోసం క్రీడా ప్రాధికార సంస్థ (శాట్జ్)తో కలిసి అభినవ్ బింద్రా పని చేయనున్నాడు. తెలంగాణలో బ్యాడ్మింటన్ క్రీడాకారుల ప్రతిభాన్వేషణ, శిక్షణ నమూనా, కోచింగ్ ప్రమాణాల పెంపుపై పుల్లెల గోపీచంద్ మెంటార్‌గా వ్యవహరించనున్నాడు. ఈ ఏడాది అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటిన తెలంగాణ క్రీడాకారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, శాట్జ్ చైర్మెన్ శివసేనా రెడ్డి నగదు ప్రోత్సాం ోకాలు అందించారు. ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్‌లో పసిడి పతకం సాధించిన నందిని అగసార (హెపథ్లాన్)కు రూ. 5 లక్షలు, టేబుల్ వాల్ట్ ఈవెంట్‌లో కాంస్యం అందుకున్న జిమ్నాస్ట్ నిషిక అగర్వాల్‌కు రూ. 3 లక్షలు, ప్రపంచ డెఫ్ ప్రపంచ షూటింగ్ చాంపియన్‌షిప్స్‌లో రెండు స్వర్ణాలు సాధించిన పారా షూటర్ ధనుశ్ శ్రీకాంత్‌కు రూ. 10 లక్షల నగదు ప్రోత్సాహకం అందజేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999